

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## జయహో చంద్రన్న!

నిరుపేదల
గడపకు
నిండు చంద్రుడొచ్చాడు.
ఉషోదయానికి ముందే
సంక్షేమ ఉషస్సులు కురిపించాడు.

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు. పెద్ద మనసుతో పెంచిన పింఛనులిచ్చి పేదల పక్షపాతి అయ్యాడు. యావత్ భారతం నివ్వెరపోయేలా అతిపెద్ద సామాజిక భద్రతా పింఛను మహాక్రతువును దిగ్విజయం చేసి -పేద కుటుంబాల పెద్ద కొడుకుగా రాష్ట్ర ప్రజల మన్ననలూ అందుకున్నాడు. 'రాష్ట్ర ప్రజలు నాకు ఇచ్చింది అధికారం కాదు.. బాధ్యత' అన్న సంస్కారవంతమైన మాట చాలు -చంద్రన్న మన మనిషి.. మహా మనిషి.. మనసున్న మనిషి అనడానికి.



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## నిరుపేదల గడపల్లో..

# పెన్షన్ల పండుగ

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమం

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటన

- మాటిచ్చినట్లుగానే తొలి నెల నుంచే పెంచిన పింఛన్లు పంపిణీ
- 65.31 లక్షల మంది లబ్ధిదారులకు రూ.4408 కోట్ల సంక్షేమం
- ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుగా ఉంటా... మీ జీవితాలు మారుస్తా
- సంక్షేమం అంటే కేవలం డబ్బులు ఇవ్వడం కాదు... జీవన ప్రమాణాలు పెంచడం
- అధికారులు కూడా కొత్త పాలనకు అలవాటు పడాలి
- చిత్తుచిత్తుగా ఓడినా వైసీపీ ఇంకా ఫేక్ ప్రచారాలనే నమ్ముకుంది
- ఉదయం 6 గంటలకు మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో స్వయంగా పాల్గొన్న సీఎం
- బాణావత్ పాములు నాయక్ కుటుంబంలో ముగ్గురికి పింఛన్లు పంపిణీ చేసి వారితో ముచ్చటించిన ముఖ్యమంత్రి
- ఆ గిరిజన కుటుంబానికి ఇల్లు మంజూరు చేసిన సీఎం
- అనంతరం పెనుమాకలో ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులు, ప్రజలతో ముచ్చటించిన చంద్రబాబు

2



## మాట మార్చుడు లేదు.. మడమ తిప్పుడు లేదు!

చంద్రన్న ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంచారన్న లోకేష్



4 లో

## జీతం తీసుకోవటం లేదు

డిప్యూటీ సీఎం పవన్



4 లో

## వృద్ధుల ముఖాల్లో చిరునవ్వులే సీఎం ఆకాంక్ష: పల్లా



7 లో

## మాట నిలబెట్టుకున్న చంద్రన్న: ఏలూరి



8 లో

## పొలిటికల్ పెన్‌కౌంటర్



ఇచ్చిన మాట ప్రకారం -పెద్ద కొడుకు చంద్రన్నే పింఛనులు పంచాడు. ఇంటింటికీ పంపించాడు. రాష్ట్రంలో పింఛన్ల పంపిణీని పండుగ చేశాడు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ప్రజల్లోకి కదిలింది. ప్రజా ప్రభుత్వమే స్వయంగా ఒక్కరోజులో పింఛన్లు పంచింది. నిరుపేద వర్గాల బతుకులకు 'నేనున్నానన్న' భరోసానిచ్చింది!

వేకువనే తలుపుతట్టి
పేదజనం భుజంతట్టి..
పెద్దకొడుకు కానుకిచ్చె..
పింఛనులే.. మూటగట్టి!!

ఫ్యాను పార్టి గొంతులోన
పడెను 'పచ్చ' వెలక్కాయ!?
నిన్న, మొన్న విమర్శలకు.
నడినెత్తిన మొట్టికాయ!

పండుటాకు గుడిసెలోకి
పెద్ద పండగొచ్చె కదా..!
క్షేమంగా సంక్షేమం
అందించగ ప్రజాప్రభుత!!

ఇస్తిమమ్మ పింఛను
పుచ్చుకొంటి పెన్షను!
బీద బిక్కి బతుకులకు
లేదు ఇంక టెన్షను!!

-మహాదేవ



## తొలిరోజు పింఛన్ @ 95 శాతం

- రికార్డు సృష్టించిన సచివాలయ సిబ్బంది
- అధికారులు, సిబ్బందికి చంద్రబాబు అభినందనలు

7

## 1995 నాటి సీఎంను చూస్తారు

చంద్రబాబు, లోకేష్ మధ్య ఆసక్తికర సంభాషణ



4



## విభజన హామీల పరిష్కారానికి కలిసి చర్చించుకుందాం

రేవంత్‌కు చంద్రబాబు లేఖ

7

వృద్ధులు, వికలాంగుల కాళ్లు కడిగి పెన్షన్ అందజేసిన మంత్రి నిమ్మల

4

చైతన్యరథం

# నిరుపేదల గడపల్లో పెన్షన్ల పండుగ

## పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమం

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటన

- మాటిచ్చినట్లుగానే తొలి నెల నుంచే పెంచిన పింఛన్లు పంపిణీ
- 65.31 లక్షల మంది లబ్ధిదారులకు రూ.4408 కోట్ల సంక్షేమం
- ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుగా ఉంటా... మీ జీవితాలు మారుస్తా
- సంక్షేమం అంటే కేవలం డబ్బులు ఇవ్వడం కాదు... జీవన ప్రమాణాలు పెంచడం
- అధికారులు కూడా కొత్త పాలనకు అలవాటు పడాలి
- చిత్తుచిత్తుగా ఓడినా వైసీపీ ఇంకా తన ఫేక్ ప్రచారాలనే నమ్ముకుంది
- ఉదయం 6 గంటలకు మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో స్వయంగా పాల్గొన్న సీఎం
- బానావత్ పాములు నాయక్ కుటుంబంలో ముగ్గురికి స్వయంగా పింఛన్లు పంపిణీ చేసి వారితో ముచ్చటించిన ముఖ్యమంత్రి
- ఆ గిరిజన కుటుంబానికి ఇల్లు మంజూరు చేసిన సీఎం
- అనంతరం పెనుమాకలో ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులు, ప్రజలతో ముచ్చటించిన చంద్రబాబు



మంగళగిరి/పెనుమాక (చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పండుగ వచ్చిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. ఒకే నెలలో పెన్షన్లకు రూ.4,408కోట్లు ఖర్చు చేయడం చారిత్రాత్మకమని,ఇంతకంటే శుభదినం మరొకటి లేదని అన్నారు. మంగళగిరి నియోజకవర్గం, పెనుమాకలోని ఎస్టీ కాలనీలో సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే లబ్ధిదారులకు పింఛను అందించారు. లబ్ధిదారుడు బానావత్ పాములు నాయక్ కుటుంబానికి మొదటగా పెన్షన్ అందించారు. నాయక్ కూతురు ఇస్లావతి బాయికి వితంతు పెన్షన్, పాములు నాయక్‌కు వృద్ధాప్య పెన్షన్, భార్య సీతా బాయికి రాజధాని పరిధిలో భూమిలేని వారికి ఇచ్చే వ్యవసాయ కూలీ పెన్షన్‌ను అందించారు. అనంతరం నాయక్ కుటుంబ సభ్యులతో కాసేపు సీఎం ముచ్చటించారు. నాయక్ ఇల్లు లేదని సీఎంతో చెప్పగా తక్షణమే ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపి... ఇంటి నిర్మాణానికి అవ సరమైన ఏర్పాట్లు చేయాలని వెంటనే అధికారులను ఆదేశించారు. ఎస్టీ వాడలోనే తిరిగి స్థానికుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మసీదు సెంటరులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులు, ప్రజలతో సీఎం చంద్రబాబు ముచ్చటించారు.

### ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలు

మీ అందరి దయ, ఆశీస్సులతో 4వ సారి సీఎంగా ప్రమాణస్వీకారం చేశాను. టీడీపీని ఆదరించిన గ్రామంలో పెన్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించాం. మంగళగిరిలో గత ఎన్నికల్లో లోకేష్ ఓటమి చెందారు... అయినా పట్టు వదలకుండా మళ్లీ ఇదే నియోజకవర్గంలో పట్టు సాధించి మీఅభిమానంతో ఎమ్మెల్యేగా గెలిచారు. గాజువాక, భీమిలి తర్వాత భారీ మెజారిటీ వచ్చిన నియోజకవర్గం మంగళగిరి. మిమ్మల్ని గౌరవించే బాధ్య త మాపై ఉంది. నేను 10ఎన్నికలు చూశాను... ఎప్పుడూ చూడని విజయం మాకు దక్కింది. గత ఐదేళ్లలో ఇలా సంతోషంగా కూర్చొని మాట్లాడుకుంది ఒక్క రోజు కూడా లేదు. పోలీసులు ఎప్పుడు గోడ దూకి వస్తారో తెలీదు. భయంకర వాతావరణంలో ప్రజలు, నాయకులు బతికారు.ప్రజాస్వామ్యంలో న్యాయనిర్ణేతలు ప్రజలే. ఐదేళ్లు అణచివేతకు గురయ్యారు... అలాంటి వేల మంది నన్ను కలవడానికి వస్తున్నారు. నాకు సమస్యలు చెప్పుకోవడానికి వస్తున్నారు. ప్రజలకు మాపై చాలా ఆశలు ఉన్నాయి. కానీ అన్నీ రాత్రికి రాత్రే జరిగిపోవు. రాష్ట్రానికి ఎంత అప్పు ఉందో అర్థం కావడం లేదు. పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టాలంటే భయపడుతున్నారు.ఐదేళ్ల వికృతచేష్టలతో రాష్ట్ర బ్రాండ్ దెబ్బతీశారు. గత సీఎం ఎక్కడికి వెళ్లినా పరదాలు కట్టుకుని వెళ్లారు. మురికి కాల్వ కూడా కనబడకుండా తెరలు కట్టారు... దాచేస్తే సమస్యలు దాగవని సీఎం చంద్రబాబు అన్నారు.

### పంపిణీ చేతకాకపోతే ఇంటికి వెళ్లాలని గత పాలకులకు చెప్పా

ఎన్నికల సమయంలో వాలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయొద్దని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చింది. సచివాలయ సిబ్బందితో పెన్షన్లు పంచాలని చెపితే నాటి ప్రభుత్వం కుదరదని చెప్పింది. పంపిణీ చేయించడం చేతకాకపోతే ఇంటికి వెళ్లాలని చెప్పాను. మండుటెండల్లో పెన్షన్ల కోసం వృద్ధులను సచివాలయాల చుట్టూ తిప్పి 33 మంది ప్రాణాలు తీశారు. ఇళ్లవద్దనే పెన్షన్ ఇవ్వాలని మేము పోరాడినా వినలేదు. అందుకే ఇప్పుడు 1.20లక్షల మంది సచివాలయ సిబ్బందితో పెన్షన్లు అందిస్తున్నాం. గత పాలకులు నోరిప్పితే అబద్ధాలు చెప్పారు. ఐదేళ్ల పాటు అబద్ధాలు చెప్పి బతికారు.నేను,పవన్ ఎన్నికల ముందు జట్టు కట్టడానికి కారణం ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని. తర్వాత బీజేపీతో కలిసి రాష్ట్ర ప్రయోజనాలు ఆశించాం. ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలవాలన్న ఆలోచనతో ముందుకు వెళ్లాం.నా చరిత్రలో ఎన్నో ఎన్నికలు చూశాను కానీ... ఇంతటి ఫలితాలు ఎప్పుడూ రాలేదు. మేము సేవకులుగా ఉంటాం తప్ప పెత్తందారులుగా ఉండే వాళ్లం కాదు.మీరు మాకు ఇచ్చింది అధికారం కాదు... బాధ్యత అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### పెన్షన్లకు ఆద్యుడు ఎన్టీఆర్

దేశంలోనే మొదటిసారి పెన్షన్‌ను ప్రారంభించింది ఎన్టీఆర్. రూ.35లతో ప్రారంభించారు...తర్వాత దాన్ని నేను రూ.75లు చేశాను. 2014 వరకు రూ.200 మాత్రమే ఉండేది... అధికారంలోకి రాగానే రూ.1000 కి పెంచి, తర్వాత రూ.2000 చేశాను. ఇప్పుడు రూ.3 వేలు ఉన్నదాన్ని రూ.4 వేలకు పెంచాను. రూ.4 వేల పెన్షన్ లో రూ.2,875లను ఒక్క తెలుగుదేశం పార్టీనే పెంచింది. పేదలకు ఇచ్చే పెన్షన్‌లో టీడీపీ హయాంలో పెంచిందే ఎక్కువ అని చెప్పడానికి గర్వపడుతున్నా. పెనుమాకలో 2,595మంది వివిధ రకాల పెన్షన్ తీసుకుంటున్నారు. వీరికి ఒక నెల పెన్షన్ కు గతంలో రూ.1.06 కోట్లు ఖర్చు అయ్యేది. ఈ నెల పెన్షన్ కు రూ.1.20 కోట్లకు పైగా ఖర్చు అవుతోంది. గుంటూరు జిల్లా మొత్తం 2,61,588 మందికి పెన్షన్లు ఇస్తున్నాం. వీరికి నెలకు ఇంతకు ముందు వరకూ రూ.81 కోట్లు ఖర్చు అయ్యేది.. కానీ ఈ నెలలో రూ.111 కోట్లకు పైగా ఖర్చు అవుతుంది. రాష్ట్రంలో 28 వర్గాలకు చెందిన 65.31లక్షల మందికి పెన్షన్లను అందిస్తున్నాం. పెన్షన్లకు ఇది వరకు నెలకు రూ.1,938 కోట్లు ఖర్చు చేస్తే...ఇప్పుడు దానికి అదనంగా రూ.819కోట్లు ఖర్చు పెడుతున్నాం. ఏప్రిల్, మే, జూన్ నెలల బకాయిల కలిపి రూ.1650కోట్లు అదనంగా చెల్లించాం. ఈ ఒక్క నెలలోనే పేదలకు పెన్షన్ల కింద ఇస్తున్నది రూ.4,408 కోట్లు. ఇంతకంటే శుభదినం మరొకటి లేదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### పేదలను ఆదుకోవడమే మా ప్రభుత్వ ధ్యేయం

"బానావత్ పాములు నాయక్ ఇంటికి వెళ్లి వృద్ధాప్య పెన్షన్ కింద రూ.4వేలు అందించా. ఆయన భార్య సీతాబాయికి సీఆర్డీయే పరిధిలో భూమిలేని వారికి అందించే జాబితా కింద రూ.5వేలు పెన్షన్ అందించాం. ఆయన కూతురు ఇస్లావతి బాయికి వితంతు పెన్షన్ కింద రూ.4 వేలు అందించాం. వీరికి మూడు నెలల బకాయిలతో కలిపి అందించాం. బీదవారైన పాములు నాయక్ కుటుంబం పూరింట్లో ఉంటోంది. కౌలుకు భూమి సాగు చేస్తే రూ.8 లక్షల నష్టపోయారు. వారి పరిస్థితి చూడగానే చాలా బాధేసింది. ప్రభుత్వం తరపున ఇల్లు కట్టిస్తానని మాటిచ్చాను. ఇలాంటి వారు రాష్ట్రంలో చాలా మంది ఉన్నారు. పేదలను ఆదుకోవడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇకపై ఏడాదికి రూ.33,100కోట్లు పెన్షన్ లబ్ధిదారులకు ఖర్చు చేయబోతున్నాం. రాబోయే ఐదేళ్లలో రూ.1,65,500 కోట్లు పెన్షన్ల కింద పేదలకు ఖర్చు పెట్టబోతున్నాం. పేదలను ఆదుకునేందుకు ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం భగవంతుడు నాకు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానని సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు.

### ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుగా ఉంటా

పరిపాలనలో మేము కష్టపడైనా సరే సంపద సృష్టించి ఆదాయం పెంచుతాం. పెరిగిన ఆదాయాన్ని పేదలకు ఖర్చు చేస్తాం. దీని ద్వారా పేదరికం లేని సమాజాన్ని తీసుకొస్తాం. ఒక హామీ ఇస్తే అమలు చేయాలంటే సుమారు ఐదారు నెలలు పడుతుంది. కానీ ప్రభుత్వం ఏర్పడిన 26రోజుల్లోనే ఇచ్చిన హామీలు అమలుచేసి బకాయిలతో సహా అందించాం. దివ్యాంగులకు గత ప్రభుత్వం పెన్షన్ పెంచకుండా రూ.3 వేల వద్దే నిలిపేసింది. అందుకే వారికి ఇప్పుడు రూ.6 వేలకు పెంచాం. పూర్తిగా నడవలేని స్థితిలో ఉండే వారికి రూ.5 వేల నుండి రూ.15వేలకు పెంచాం. కిడ్నీ, గుండె సమస్య,తలసేమియాతో బాధపడేవారికి రూ.10 వేలు అందిస్తున్నాం. సంక్షేమ పథకాలు అందించామని గొప్పలు చెప్పుకోవడం కాదు.. ప్రజల జీవితాల్లో వెలుగులు తీసుకురావాలి. జీవన ప్రమాణాలు పెంచడానికి మొదటి అడుగు వేశాం. సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లు అని చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్. ఆయన స్ఫూర్తితో పేదల జీవితాలు మార్చడంపై శ్రద్ధ పెట్టాం. ఆర్థిక అసమానతలు తగ్గించే వ్యవస్థకు రూపకల్పన చేస్తాం. ప్రభుత్వం ఆర్థికంగా దివాలా తీసింది... ఎంత మొత్తంలో అప్పులున్నాయో తెలియడం లేదు. అయినా పేదలను ఆదుకునేందుకు ముందడుగు వేశాం. రూ.4 వేలపెన్షన్ వచ్చే వారికి యేడాదికి రూ.48 వేలు వస్తుంది. రూ.6వేలు వచ్చేవారికి రూ.72వేలు వస్తుంది.మీకు ఎకరా మాగాణి ఉంటే కౌలు రూ.15వేలు, మెట్ట భూమికి ఎకరాకు రూ.5వేలు కౌలు ఉంటుంది. కానీ మూడు ఎకరాల మాగాణికి వచ్చే కౌలుకు సమానంగా మన ప్రభుత్వం పెన్షన్ సొమ్మును ఇస్తోంది. 10 ఎకరాల మెట్ట భూమికి వచ్చే కౌలుకు సమానంగా మన ప్రభుత్వం పెన్షన్ సొమ్మును అందిస్తోంది. అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వారికి ఇంటి మనుషులు చాకిరీ చేయాల్సి ఉంటుంది. ఆదు కోవడానికి ఇబ్బంది పడతారు...అందుకే వారికి రూ.5 వేల నుండి రూ.15 వేలకు పెంచడం మా ప్రభుత్వ మానవత్వానికి నిదర్శనం. ప్రతి కుటుంబానికి పెద్దకొడుకుగా ఉంటా... సంక్షేమంలో ఇది మొదటి అడుగు మాత్రమేనని సీఎం చంద్రబాబు అన్నారు.

### సమాజానికి చేయూతనివ్వడంలో ముందుంటా

ఎగువనుంచి కృష్ణాకి నీరు రాకున్నా నీరు ప్రకాశం బ్యారేజీకి నీళ్లు వస్తున్నాయంటే కారణం పట్టిసీమ. పోలవరం పూర్తైతే ప్రతి ఎకరాకు నీళ్లు వస్తాయి. రాజధాని అమరావతికి గత పాలకులు ఏ గతి పట్టించారో మీకు తెలుసు.అమరావతి పూర్తైతే ప్రతి ఒక్కరికీ ఉపాధి దొరుకుతుంది. తవ్వుతున్న కొద్దీ నాటి ప్రభుత్వ తప్పులు, అప్పులు బయటపడుతున్నాయి. వృద్ధులు, వికలాంగులు, గీత కార్మికులు, చేనేత,మత్స్యకార, ఒంటరి మహిళలు, హిజ్రాలు, డప్పుకళాకారులకు పెన్షన్ పెంచాం. విభిన్న ప్రతిభావంతులకు చేయూత ఇవ్వడం సమాజం బాధ్యత... అందులో ముందు నేనుంటా. సమాజానికి చేయూతనివ్వడానికి ముందడుగు వేస్తా. పెరుగుతున్న ధరలకు కళ్లెం వేయాల్సిఉంది. ధరలు తగ్గిస్తే పేద కుటుంబాలకు వెసులుబాటు లభిస్తుంది. ఇంటి సమస్యల వల్ల గతంలో ముసలివాళ్లను భారంగా భావించేవాళ్లు... కానీ ఇప్పుడు నాలుగు రోజులు అదనంగా ఉన్నా పర్వా లేదనుకునే పరిస్థితి వస్తుంది. పెన్షన్ల పంపిణీలో భాగమైన సచివాలయ సిబ్బందిని మన స్ఫూర్తిగా అభినందిస్తున్నా. సచివాలయ సిబ్బందితో పెన్షన్ల పంపిణీ చేతకాదన్న అధికారులతోనే నేడు పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు.

### సంక్షేమాన్నిచ్చే ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఒకే రోజు 5 హామీలపై సంతకాలు చేశాను. డీఎస్సీ ద్వారా 16,347 టీచర్‌పోస్టుల భర్తీకి సంతకంపెట్టాను. రెండో సంతకం ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌రద్దుపై పెట్టాను. ఈ యాక్ట్ అమల్లోకి వస్తే మీ భూమి మీకు కాకుండా పోయేది.అందుకే రద్దుచేశాం.మూడవ సంతకం పెన్షన్ల అమలుపై చేశాను. నాలుగో సంతకం అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై పెట్టాను రూ.5లకే కడుపు నిండా అన్నంతినే రోజులు మళ్లీరాబోతున్నాయి. త్వరలో 183 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయబోతున్నాం.. మిగతా చోట్ల కూడా వీలైనంత త్వరగా ఏర్పాటు చేస్తాం. ఐదో సంతకం స్కిల్ సెన్సస్ పైన చేశాను ఉద్యోగాలు ఉన్నా నైపుణ్యం లేక యువతకు ఉద్యోగాలు రావడం లేదు. నైపుణ్య కేంద్రాలు పెట్టి ఎవరికి ఏ స్కిల్స్ అవసరమో నేర్పిస్తాం. మా ప్రభుత్వానికి మరింత శక్తినిస్తే

- (మిగతా వివరాలు 3లో)

# నిరుపేద గడపల్లో పెన్షన్ల పండుగ







(2వ పేజీ తరువాయి)

మరింత సంక్షేమం అందిస్తుంది. మంచి ప్రభుత్వం ఉంటే అందరికీ అండగా ఉండి వెసులు బాటును కల్పిస్తుంది. గత ప్రభుత్వం సరిగా పాలన చేసి ఉంటే ఇప్పుడు ఈ సమస్యలు ఉండేవి కాదు. మాది ప్రజల ప్రభుత్వం...ప్రజా ప్రభుత్వం. నిరంతరం మీ కోసం పని చేస్తాం. నిండు మనసుతో మా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని సీఎం చంద్రబాబు కోరారు.

## రాజధాని వస్తుందని విశాఖ వాసులు భయపడ్డారు

రాజధాని తరలిపోతుందని గతంలో ఇక్కడివారు బాధపడ్డారు...రాజధాని వస్తుందేమోనని విశాఖ వాసులు భయపడ్డారు. వైసీపీ నేతల భూ కబ్జాలు, శాంతి భద్రతలతో భయపడి దుష్టులు దూరంగా ఉండాలని ఉత్తరాంధ్ర వాసులు చిత్తుగా ఓడించారు. అధికారం ఉందని విర్రవీగితే ఏమవుతుందో గత పాలకుడికి పట్టిన గతిని చూస్తే తెలుస్తుంది. మహిళల వ్యక్తిత్వ హననం దెబ్బతినేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. గుంటూరులో రంగనాయకమ్మకు చెందిన శంకర్ విలాస్ లాక్కున్నారు... ఆమె చిన్న షాపు పెట్టుకుంటానన్నా అనుమతి ఇవ్వలేదు. గత ప్రభుత్వంలో మోసం చేసి వైసీపీ నేతలు లాక్కున్న ఆస్తులను తిరిగి బాధితులకు అప్పగిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

## పోలవరంను ముంచేసి.. మళ్లీ అడ్డగోలు వాదనలు

పోలవరం ప్రాజెక్టులో భాగమైన డయాఫ్రం వాల్‌ను నాడు జర్మన్ కంపెనీ టెక్నాలజీతో కష్టపడి రెండు సీజన్లలోనే నిర్మించాం. కానీ గత ప్రభుత్వం రెండేళ్ల పాటు పట్టించుకోకపోవడంతో వరదల వల్ల డయాఫ్రం వాల్, కాఫర్ డ్యాంలు దెబ్బతిన్నాయి. రూ.440కోట్లతో డయాఫ్రం వాల్ నిర్మిస్తే గత పాలకుల నిర్వాకం వల్ల దెబ్బతింది. కొత్తది మళ్లీ ఇప్పుడు నిర్మించాలంటే రూ.990 కోట్లు ఖర్చు అవుతుంది. దీన్ని పరిశీలించేందుకు ఇప్పుడు విదేశాల నుండి నిపుణులు వచ్చారు. రివర్స్ టెండరింగ్ పేరుతో రూ.600కోట్లు మిగిల్చామని గత పాలకులు చెప్పారు.. కానీ జరిగిన నష్టం రూ.70 వేల కోట్లు... అది రూ.లక్షల కోట్లకు కూడా పెరుగుతుంది. దుర్మార్గులు పోలవరాన్ని గోదావరిలో ముంచేశారు. మళ్లీ ఇప్పుడు అడ్డగోలు వాదనలకు దిగుతున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేను చేసిన అభివృద్ధిని తర్వాత పాలకులు కొనసాగించారు

ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లో నేను హైటెక్ సిటీ నిర్మిస్తే దాన్ని రాజశేఖర్‌రెడ్డి కొనసాగించారు. రెండు మూడు ప్రాజెక్టులు తప్ప అన్నింటినీ రాజశేఖర్ రెడ్డి కొనసాగించారు. ఏపీలో రాజధాని అమరావతికి రైతులు భూములిచ్చారు.. దానికి ప్రతిఫలంగా కేవలం కౌలు మాత్రమే ఇచ్చాం. అయినా అక్రమాలు జరిగాయని ముద్ర వేశారు.ఇల్లు కట్టుకోవడానికి నేను కూడా స్థలం వెతుక్కుంటుంటే భూ అక్రమాలు చేశానని కేసులు పెట్టారు. పిచ్చోడికి ఎవరిపై కోపం ఉంటుందో తెలీదు. అందుకే విధ్వంసం సృష్టించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన పరపతి ఢిల్లీలో కూడా ఉపయోగపడుతుంది. కులమతాలకు అతీతంగా సమర్థవంతమైన పాలన కావాలని ఆలోచించాలి. గత ప్రభుత్వంలో ఏ రోజైనా బయటకు వచ్చి ప్రజలతో ఒక్క సారైనా మాట్లాడారా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.

## అత్యాచారాలకు పాల్పడితే అదే చివరి రోజు

దళిత కుటుంబానికి చెందిన, గత ప్రభుత్వంలో బాధిత మహిళగా ఉన్న వంగలపూడి అనితను హోం మంత్రిని చేశాం. ఆడబిడ్డల జోలికి ఎవరొచ్చినా... మదంతో ప్రవర్తిస్తే ఎవరినీ వదిలిపెట్టను. ఎవరు అత్యాచారాలకు పాల్పడ్డా అదే చివరి రోజు అవుతుంది. పాలన ప్రారంభమైంది ఈ మధ్యనే కాబట్టి ఇప్పటిదాకా మర్యాదగా చెప్తా. మద్యం, గంజాయి మత్తులో ఏది పడితే అదిచేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ఆడబిడ్డలకు అన్యాయం జరిగిందని తెలిస్తే... తప్పు చేసిన వారిని ఎవర్నీ వదిలిపెట్టబోనని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

## నేను అందరి వాడిని

ఎప్పుడూ జరగని అభివృద్ధిని మంగళగిరి నియోజకవర్గంలో చేసి చూపిస్తాం. రోడ్లు వేసేటప్పుడు ఎవరికైనా ఇబ్బందులు ఉంటే మాతో చెప్పండి.. కోర్టులకు వెళితే పనులు ఆలస్యమవుతాయి. మా ప్రభుత్వం నిరంతరం మీకోసమే ఆలోచిస్తుంది. రాష్ట్రంలో మంచి కార్యక్రమాలు అమలు చేయడానికి... పేదరికం లేని సమాజానికి పెనుమాక నుండే సంకల్పం తీసుకుంటున్నాం. నేను అందరి వాడిని...ఏ ఒక్కరి వాడిని కాదు. మీ గుండెల్లో శాశ్వతస్థానం సంపాదించడానికి పనిచేస్తా.కొన ఊపిరి వరకూ ప్రజల కోసమే పోరాడుతానని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, కొండపల్లి శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.















# యువనేత లోకేష్ ఇలాకాలో పెన్షన్ల పండుగకు శ్రీకారం!

## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లకు పెనుమాక వాసుల ఆత్మీయస్వాగతం







మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్రమంత్రి, యువనేత నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో సోమవారం ఉదయం పండుగ వాతావరణం నెలకొంది. ఎన్నికల సమయం లో ఇచ్చిన మాట ప్రకారం అవ్వాతాతల పెన్షన్‌ను రూ.4వేలకు పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... ఈ పెంపును ఏప్రిల్ నుండి వర్తింపజూసి, మూడు నెలల బకాయిలు కలిపి 7వేల రూపాయల పంపిణీ చేశారు. యువనేత నారా లోకేష్ ఇలాకాలో పెంచిన పెన్షన్ల అందజేత కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడంతో ఇక్కడి అవ్వాతాతల్లో ఆనందం వెల్లివిరిసింది. చంద్రబాబునాయుడు, లోకేష్ గ్రామం లోకి అడుగిడగానే ఇరువురికీ గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికారు. పెనుమాక కూడలి నుంచి నేతలి ద్దరూ కాలినడకన గ్రామస్తులందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ పాములు నాయక్ ఇంటివద్దకు చేరుకున్నా రు. పెనుమాక ఎస్టీ కాలనీకి చెందిన పాములు నాయక్ కు వృద్ధాప్య పెన్షన్, ఆయన కుమార్తెకు వితంతు పెన్షన్‌ను మంత్రి లోకేష్ సమక్షంలో చంద్రబాబునాయుడు అందజేశారు. ఈ సందర్భంగా పాములు నాయక్ కుటుంబసభ్యులు తమకు ఇల్లులేదని చెప్పగా, అక్కడి కక్కడే ముఖ్యమంత్రి ఇంటి మంజూరు పత్రం అంద జేయడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయా యి. ఈ సందర్భంగా నాయక్ కుటుంబసభ్యులు ఇచ్చిన తేనీరు సేవించిన ముఖ్యమంత్రి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ 1985లో మంగళగిరిలో గెలిచింది, ఆ తర్వాత గెలవలేదు... 2019లో 5,350ఓట్లతో నేను ఓడిపో యాను,అయినా నియోజకవర్గాన్ని వీడకుండా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి మంగళగిరి ప్రజలకు అండగా నిలిచానన్నారు. అందువల్లే తనను ఇక్కడి ప్రజలు రికార్డుస్థాయి మెజారిటీతో గెలిపించారని అన్నా రు. మీసహకారంతో నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని చెప్పారు. అనంతరం యువనేత లోకేష్ స్థానికులను కలిసి వినతులు స్వీక రించి ఫోటోలు దిగారు. స్థానికంగా ఓ మహిళ నదుపు తున్న షాపుకు వెళ్లి లోకేష్ పెన్ కొన్నారు. ఈ సంద ర్భంగా గ్రామానికి చెందిన దివ్యాంగుడు ముకేష్ రాజ ధాని నిర్మాణానికి రూ. 10వేల సాయాన్ని అందజేశారు.

















చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### మహోక్రతువు!

[illegible]

## మొదలైన లోకేష్ మార్క్ ప్రక్షాళన

# విద్యా వికాసమే లక్ష్యంగా..



[illegible]

నీరుకొండ ప్రసాద్

[illegible]

## మాటకు మాట



ఎన్నికల అనంతరం ఏపీలో హింస పెచ్చరిల్లుతోంది: ఎంపీ మేడా రఘునాథ్ రెడ్డి



[illegible]

విభజన హామీల పరిష్కారానికి

## కలిసి చర్చించుకుందాం

**రేవంత్‌కు చంద్రబాబు లేఖ**

అమరావతి: రెండు తెలుగు రాష్ట్రాల పరస్పర ప్రయోజనాల కోసం కలిసి చర్చించుకుందామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. తెలంగాణ అభివృద్ధికి రేవంత్ చేస్తున్న కృషిని, ఆయన అంకిత భావాన్ని చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు దాటిందని చెబుతూ, తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన విభజన హామీలను లేఖలో ప్రస్తావించారు. విభజన హామీల పరిష్కారానికి కలిసి చర్చించుకుందామని ఈ సందర్భంగా కోరారు. విభజన జరిగి పదేళ్లు దాటినా కొన్ని అంశాలు ఇంకా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల పరస్పర సహకారం.. తెలుగు ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందని లేఖలో తెలిపారు. ఈనెల 6న ముఖాముఖి కలిసి చర్చించుకుందామని చంద్రబాబు ప్రతిపాదించారు. ఉమ్మడి అంశాల సామరస్య పరిష్కారానికి ఎదురు చూస్తున్నట్లు చంద్రబాబు లేఖలో వెల్లడించారు. రాష్ట్ర విభజన సమస్యల పరిష్కారం, ఇరు రాష్ట్రాల పురోగతి, రాష్ట్రాల మధ్య సహకారం అంశాలపై రేవంత్ రెడ్డితో కలిసి పనిచేసేందుకు తాను ఎదురు చూస్తుంటానంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

**ఏపీ సార్వత్రిక విద్యాపీఠం ఎస్ఎస్‌సి, ఇంటర్**

## ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేష్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఈ ఏడాది జూన్‌లో నిర్వహించిన ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ (ఏ.పి.ఓ.ఎస్.ఎస్) పబ్లిక్ పరీక్షల ఫలితాలను సోమవారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఎస్ఎస్‌సి పరీక్షలకు 15,058 విద్యార్థులు హాజరుకాగా 9,531 మంది ఉత్తీర్ణత(63.30 శాతం) ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇంటర్మీడియట్ పరీక్ష లకు 27,279 విద్యార్థులు హాజరుకాగా 18,842 మంది(69.07 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం, ఆంధ్రప్రదేశ్, అమరావతి అధికారిక వెబ్‌సైట్: https://apopenschool.ap.gov.in/లో విద్యార్థులు ఫలితాలు తెలుసుకోవచ్చు. పరీక్షలో విజయం సాధించిన విద్యా ర్థులకు లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ బాబ్జీ రాజీనామా

అమరావతి: ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ బాబ్జీ సోమవారం రాజీనామా చేశారు. డాక్టర్స్ డే వేడుకల్లో ప్రసంగిస్తూ చివరిలో తాను రాజీనామా చేస్తున్నానని బాబ్జీ ప్రకటించారు. గవర్నర్ వద్దకు వెళ్లి రాజీనామా లేఖను ఇస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ప్రకటించారు. ఈ మేరకు గవర్నర్‌కు రాజీనామా లేఖను ఫ్యాక్స్‌లో పంపించారు. తాను 2023 ఫిబ్రవరి 13 నుంచి ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీగా కొనసాగుతున్నట్లు బాబ్జీ లేఖలో పేర్కొన్నారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించి బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని లేఖలో గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

## టెట్ నోటిఫికేషన్ విడుదల

అమరావతి: ఏపీలో 16వేలకు పైగా టీచర్ ఉద్యోగాల భర్తీకి మెగా డీఎస్సీ నిర్వహించనున్న తరుణంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు నోటిఫికేషన్ విడుదలైంది. పాఠశాల విద్యాశాఖ అధికారులు సోమవారం రాత్రి టెట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆన్‌లైన్ విధానంలో జరగనున్న ఈ పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలను **సీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్** వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని సూచించారు. మరోవైపు, మెగా డీఎస్సీకి వచ్చే వారం ప్రత్యేక ప్రకటన విడుదల చేయనున్నారు. డీఎస్సీలో టెట్‌కు 20శాతం వెయిటేజీ ఉన్న విషయం తెలిసిందే.

# పింఛన్ @ 95 శాతం

- రికార్డు సృష్టించిన సచివాలయ సిబ్బంది
- అధికారులు, సిబ్బందికి చంద్రబాబు అభినందనలు



అమరావతి(చైతన్య రథం): ఏపీ చరిత్రలో సోమవారం రికార్డు స్థాయిలో పింఛన్ల పంపిణీ జరిగింది. ఒకే ఒక్క రోజులో 95.02శాతం మేర లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం పింఛన్లను పంపిణీ చేసి సరికొత్త ఒరవడిని సృష్టించింది. రాత్రి 7గంటల సమయానికి మొత్తం 65,18, 496 లబ్దిదారులకు రాష్ట్ర వ్యాప్తంగా 61,93,115మందికి పింఛన్ల పంపిణీ పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. లబ్ధిదారులకు రూ.4,180కోట్ల మేర నగదు అందజేశారు. విజయనగరం, కడప, శ్రీకాకుళం జిల్లాల్లో అత్యధికంగా 97 శాతం మందికి పెన్షన్ల పంపిణీ పూర్తి చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యల్పంగా 91 శాతం మందికి పెన్షన్లు ఇచ్చారు. సమర్థ నాయకత్వం ఉంటే అధికారులు, ఉద్యోగులు ఎంత అద్భుతంగా పనిచేస్తారో చెప్పేందుకు ఇదే ఉదాహరణ అంటూ పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. పింఛన్ల పంపిణీలో క్రియాశీలంగా పాల్గొన్న అధికారుల నుంచి గ్రామ/ వార్డు సచివాలయాల ఉద్యోగుల వరకు అందరికీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.

### గతంలో అలా... నేడు ఇలా!

గత ప్రభుత్వ హయాంలో 2.6లక్షల మంది వాలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ జరిగేది. వాలంటీర్లు లేకపోతే పింఛన్ల పంపిణీ సాధ్యం కాదని గత ప్రభుత్వం చెబుతూ వచ్చింది. ఎన్నికల సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి వాలంటీర్లను దూరంగా పెట్టారు. ఆ సమయంలో ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో పింఛన్ల పంపిణీ చేపట్టాలని ప్రతిపక్షాలు సూచించినా నాటి ప్రభుత్వం వినిపించుకోలేదు... పైగా వాలంటీర్లతో మాత్రమే పింఛన్ల పంపిణీ సాధ్యమన్నట్లుగా వ్యవహరించింది. దీంతో సచివాలయాలకు పింఛను కోసం వెళ్లి పలువురు వృద్ధులు ఎండలకు తీవ్ర అవస్థలు పడ్డారు. వడదెబ్బతో ప్రాణాలు కోల్పోయారు. అయితే వాలంటీర్లు ప్రస్తుతం అందుబాటులో లేకున్నా.. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా నేడు కూటమి ప్రభుత్వం పింఛన్ల పంపిణీ చేపట్టింది. రాష్ట్రంలోవున్న 1.3 లక్షల మంది సచివాలయ సిబ్బంది ద్వారా జులై 1 సోమవారం ఉదయం 6 గంటల నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభించింది. ఉదయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పండుగలా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. గత ప్రభుత్వంలో రెండున్నర లక్షల మంది వాలంటీర్లు అందుబాటులో ఉన్నా ఒక రోజులో గరిష్ఠంగా 88 శాతం మందికి మాత్రమే పింఛను పంపిణీ చేశారు. 2023 జులై 1వ తేదీన 88.44 శాతం మందికి మొదటి రోజు పింఛన్లు అందజేశారు. అయితే నేడు వాలంటీర్లు లేకపోయినా....సచివాలయ ఉద్యోగుల ద్వారా కూటమి ప్రభుత్వం 95 శాతం పైగా పంపిణీ ఒక్క రోజులో పూర్తి చేసింది. కొన్ని సాంకేతిక సమస్యలు వచ్చినా 95 శాతం పంపిణీ పూర్తి చేయడం గమనార్హం.

# వృద్ధుల ముఖాల్లో చిరునవ్వులే సీఎం చంద్రబాబు ఆకాంక్ష

- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీతో పండగ వాతావరణం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా వ్యాఖ్యలు
- చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం



గాజువాక: రాష్ట్రమంతా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పండగ వాతావరణం నెలకొందని, ప్రతి ఇంటికి వెళ్లి సచివాలయాల సిబ్బందితో నేరుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేశామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 87వార్డు వడ్లపూడిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం ప్రారంభించి పెన్షన్ అందజేశారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక కార్పొరేటర్ బోండా జగన్నాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌తో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అన్నారు. అందుకే ఒకటో తేదీన సచివాలయం సిబ్బందితో పెన్షన్ల పంపిణీ అసాధ్యం అని చెప్పిన గత ప్రభుత్వానికి చెంప చెళ్లుమనిపించేలా వారితోనే పంపిణీ చేసి చూపించారన్నారు. మన ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతుందన్నారు. ఎంతో దూరదృష్టి కలిగిన చంద్రబాబు మాట తప్పరని, ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి కూడా చేస్తారన్నారు. అనంతరం బోండా జగన్నాథం మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో ఎటువంటి అవకతవకలకి తావివ్వకుండా సచివాలయాల సిబ్బందితో నేరుగా పంపిణీ చేస్తున్నామన్నారు. లబ్ధిదారులకి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవటమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ జీవీఎంసీ కమిషనర్‌తోపాటు, జనసేన పీఏసీ సభ్యులు కోన తాతరావు, బీజేపీ నాయకులు కన్నం రెడ్డి నర్సింగరావు, తిప్పల రమణారెడ్డి, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు

# 4న ఢిల్లీకి సీఎం చంద్రబాబు



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జులై 4న ఢిల్లీకి వెళ్లనున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఆయన హస్తిన పర్యటనకు వెళ్తున్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు నేతలతో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. కేంద్రం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్లో ఏపీకి కేటాయింపులు, కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రానికి గతంలో రావాల్సిన నిధులు, కొత్తగా తెచ్చుకోవాల్సిన పథకాలపై నిర్మలా సీతారామన్ తో చర్చించే అవకాశం ఉంది. గత ప్రభుత్వం తీసుకున్న అప్పుల నుంచి తేరుకొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన మద్దతును కోరడంతో పాటు రాష్ట్రాని కి విరివిగా నిధులు అందించి అమరావతి, పోలవరం నిర్మాణానికి పూర్తి స్థాయిలో సహకరించాలని కోరనున్నట్లు సమాచారం.

ఈ సందర్భంగా సీఎం అయ్యాక తొలిసారి వెళుతున్నందున ప్రధాని నరేంద్ర మోదీని సైతం కలిసే అవకాశం కూడా ఉన్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ప్రస్తుతం కేంద్ర బడ్జెట్‌పై కసరత్తు కొన సాగుతోంది. శాఖల వారీగా సమీక్షలు, వివిధ రంగాల నిపుణుల ద్వారా బడ్జెట్ కేటాయింపు అంశాలపై చర్చలు జరుగుతోన్న నేపథ్యంలో చంద్రబాబు పర్యటన కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. మరో వైపు, పోలవరానికి సంబంధించి అంతర్జాతీయ నిపుణులు పరిశీలించి ఒకట్రెండు రోజుల్లో నివేదికను కొలిక్కి తెచ్చి సీఎం చంద్రబాబుకు, కేంద్రానికి సమర్పించే అవ కాశం ఉంది. దీంతో ఇటీవల పోలవరంపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్ర బాబు.. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో తదుపరి కార్యాచరణ ఎలా ఉండాలనే విషయంపై కేంద్ర జలశక్తి అధికారులతోనూ చర్చించే అవకాశం కనబడుతోంది.

సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన నేపథ్యంలో వివిధ పెండింగ్ ప్రాజెక్టులపై అధికారులు దృష్టి సారించారు. రాష్ట్రంలో వివిధ శాఖలకు సంబంధించి కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల వివరా లు సేకరిస్తున్నారు.ఆ ప్రాజెక్టుల వివరాలు, గత ఐదేళ్లలో ఆయా ప్రాజెక్టులపై కేంద్రం తో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాల వివరాలు ఇవ్వాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు కూడా వచ్చాయి. ప్రాజెక్టు ప్రతిపాదనలు, ఇప్పటివరకు జరిగిన చర్చల పురోగతి వివరాలు ఇవ్వాలని అన్ని శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు, స్పెషల్ సీఎస్‌లు, విభాగాధి పతులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రన్న

## పింఛన్ల పండుగొచ్చిందన్న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి

- వృద్ధులకు రూ.7000 పెన్షన్ పంపిణీ
- రాజకీయ లబ్ధికోసం నాడు పండుటాకులను ఇబ్బంది పెట్టిన జగన్
- మండుటెండల్లో తిప్పించి 60 మంది ప్రాణాలు తీసిన జగన్ రెడ్డి
- జగన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం, అప్పుల ఊబిలో రాష్ట్రం
- పోలవరాన్ని గోదాట్లో ముంచి, మూడు ముక్కలాటతో అమరావతిని నాశనం చేశాడు
- కరెంట్ బిల్లులు ఎక్కువచ్చాయని, రాజకీయ దురుద్దేశాలతో పెంఛన్‌లు తొలగించారు
- కూటమి ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ పింఛన్లు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొందని.. పోయిన నెల 4న నరకాసుర వధ జరిగి ప్రజలు పండుగ జరుపుకుంటే. నేడు అన్ని పండుగలు ఒకేసారి వచ్చినంత ఆనందం కనిపిస్తోందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాటతప్పం, మడమ తిప్పమని చెబుతూ రాష్ట్రాన్ని అన్నిరకాలుగా భ్రష్టు పట్టించిన వ్యక్తి జగన్ జగన్ రెడ్డి అయితే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 18 రోజుల్లోనే హామీని నెరవేరస్తూ... రాష్ట్రంలో 65లక్ష మంది పింఛన్ దారులకు ఒకేసారి రూ.7000ల చొప్పున వితంతువులు, వికాలంగులతోపాటు అన్ని రకాల పింఛన్లు ఇవ్వడం దేశ చరిత్రలో అరుదైన రికార్డు అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి జగన్‌రెడ్డి ఖాళీ ఖజానాను చంద్రబాబుకు అప్పగిస్తే. జగన్‌రెడ్డి విధ్వంసక పరిపాలనలో అస్తవ్యస్థమైన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూ.. తనకు ఉన్న అపారమైన అనుభవంతో కొత్త ఒరవడికి చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. పాత బకాయిలతో కలిపి ప్రతి ఇంటికి వెళ్లి రూ.7000 పింఛన్ ఇవ్వడం హర్షణీయం. అనాడు జగన్‌రెడ్డి రూ.2000 ఉన్న పింఛన్‌ను మూడు వేలు చేస్తానని చెప్పి రెండేళ్లకు ఒకసారి రూ.250పెంచుతూ... పింఛన్ దారులను మోసం చేశాడు. ప్రజలను మభ్యపెడుతూ... మోసం చేస్తూ రాజకీయ పబ్బం గడపాలనుకున్నాడు జగన్ రెడ్డి. అందుకే ప్రజలు 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పారు. రాజకీయ ప్రేరేపిత వాలంటీర్ వ్యవస్థను కేవలం రాజకీయ ప్రయోజనాలకే వాడుకుంటూ పింఛన్ దారులను బెదిరిస్తూ... బ్లాక్ మెయిల్ చేశారు. కోర్టు అక్షింతలు వేస్తే వాలంటీర్ వ్యవస్థను పక్కన పెట్టారు. సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటివద్దనే పింఛన్ ఇచ్చేందుకు అవకాశం ఉన్నా దాన్ని ఉపయోగించు కోకుండా.. మండుటెండలో వృద్ధులను హింసించి సానుభూతి పొందాలని చూశారు. మండుటెండలో 60మంది పండుటాకుల ప్రాణాలు తీశారు. దాన్ని ప్రజలు ఛీత్కరించారు. చీదరించుకున్నారు. అందుకే ఎన్నికల్లో గుణపాఠం చెప్పారని ఏలూరి దుయ్యబట్టారు.

### చేయాల్సిందంతా చేసి నంగనాచి కబుర్లు

ఉదయం 6 గంటలకు మొదలు పెట్టి పింఛన్‌లు ఇంటి వద్దకు వెళ్లి అందించిన సమర్థ నాయకుడు చంద్రబాబు. ఒక పండుగ వాతావరణంలో పింఛన్లు పంపిణీ చేయడం దేశ చరిత్రలో ఎప్పుడూ లేదు. జగన్ రెడ్డి హిమాలయాలకు వెళ్లి తపస్సు చేసినా కూడా ఆయన చేసిన పాపాలకు పరిస్కారం లేదు. నేడు ఆయన వేదాంతం మాట్లాడుతున్నాడు. చేయాల్సింది అంతా చేసి నంగనాచి కబుర్లు చెబుతున్నాడు. ఇలాంటి మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.

దేశంలోనే మొదటిసారి రూ.35తో అన్న ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. వృద్ధులు,



వికలాంగులకు భరోసా కల్పించాలి.. వారి కళ్లలో ఆనందం చూడాలన్న సమున్నత ఆశయంతో ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు పింఛన్ విధానం తీసుకు వచ్చారు. తరువాత దాన్ని చంద్రబాబు రూ. 75 రూపాయాలు చేశారు. ఆ తరువాత పది సంవత్సరాలకు కాంగ్రెస్ రూ.200లకు పెంచింది. 2014 లో చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా.. రాష్ట్రంలో క్లిష్టతరమైర పరిస్థితులు ఉన్నా.. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ ను రూ.2000లకు పెంచారు. వృద్ధులు, వితంతువులతో పాటు చర్మకారులు, మత్స్యకారులు, కల్లుగీత కార్మికులకు, కిడ్నీ రోగులకు, ఒంటరి మహిళలతో పాటు ఎన్నో వర్గాలకు పింఛన్లు ఇచ్చి ఆదుకున్న గొప్ప వ్యక్తి చంద్రబాబు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా దాన్ని సరిదిద్దగలిగే సత్తా, సమర్థత గల నాయకుడు చంద్రబాబు నాయుదు కాబట్టే ప్రజా కూటమి నేడు ఎన్నికల హామీని నెలబెట్టుకోగలిగింది. అణగారిన వర్గాలు, అట్టడుగు వర్గాలకు నేరుగా ఇంటికే సంక్షేమ ఫలాలు అందించిన చరిత్ర చంద్రబాబుది. ప్రజలందరు ఈ వ్యత్యాసాన్ని గమనిస్తున్నారు. సమర్థవంతమైన నాయకత్వం, తెలివి తేటలద్వారా ఇచ్చిన మాటను నిలబెట్టుకో గలిగిన నాయకుడు చంద్రబాబు. మాట తప్పడం, మడమ తిప్పడం జగన్‌రెడ్డికి అలవాటైన పని. ఒక నేరస్తుడికి ఒక నాయకుడికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఏలూరి అన్నారు.

### చెప్పింది చేయటం చంద్రన్నకే సాధ్యం

2014-19 మధ్య వ్యవస్థలను గాడిలో పెట్టి పారదర్శకతో, జవాబుదారీతనంతో ప్రభుత్వాన్ని నడుపుతున్న సమయంలో కలబొల్లి కబుర్లు చెప్పి వైసీపీ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించింది. పోలవరాన్ని ముంచేశారు. మూడుముక్కలాటతో అమరావతిని నాశనం చేశారు. విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు పెంచి దోచుకున్నారు. ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్థంగా మార్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. మోసపూరిత హామీలతో మభ్య పెట్టడం జగన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. ఒకనెల తీసుకోకపోయినా.. రాజకీయంగా విభేదించినా పింఛన్‌లు తొలగించేవారు. కరెంట్ ఛార్జీలు ఎక్కువ వచ్చినా.. బతకడానికి ఆటోలు కొనుక్కున్నా పింఛన్ తొలగించారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకే అధికారంలోకి వచ్చింది. రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్నవారందరికీ కూటమి ప్రభుత్వంలో పింఛన్లు అందిస్తారు. భవిష్యత్ మీద భరోసా కోసం సమర్థవంతమైన నాయకత్వం కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల మీద నమ్మకంతో కూటమికి అఖండ మెజార్టీ ఇచ్చారు. కష్టం తెలిసిన వాడే కష్టాన్ని తీర్చగలడు. ఆకలి బాధ తెలిసిన వాడే కడుపు నింపగలడు, కన్నీటి విలువ తెలిసిన వాడే కన్నీళ్లు తుడవగలడు. చెప్పింది చేయడం చంద్రన్నకే సాధ్యమని ఏలూరి ఉద్ఘాటించారు.

---

### ఇసుక అక్రమ తరలింపులో మాజీ ఎంపీ నందిగం సురేష్ సోదరుడు అరెస్ట్

అమరావతి: ఇసుక అక్రమ రవాణా వ్యవహారంలో వైసీపీ నాయకుడు, బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ సోదరుడు ప్రభుదాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. రాష్ట్రంలో బరితెగించిన ఇసుక మాఫియా ఏకంగా పోలీసులకే సవాలు విసురుతోంది. ముఖ్యంగా రాజధాని అమరావతి ప్రాంతంలో నందిగం సురేష్ నేతృత్వంలో ఇసుక అక్రమ తరలింపు జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి సురేష్ సోదరుడు ప్రభుదాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇసుక అక్రమ తరలింపు వ్యవహారంలో ఆయనను అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు. ఉద్దండరాయునిపాలెంలో ఇసుకను తరలిస్తున్న లారీలను పట్టుకున్న తుళ్లూరు పోలీసులు ప్రభుదాస్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రెండు లారీలు, కారును స్వాధీనం చేసుకున్నారు.

### ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులు ఖరారు

**నేడు నామినేషన్ వేయనున్న సీ రామచంద్రయ్య, హరిప్రసాద**

అమరావతి: ఎమ్మెల్యేల కోటాలో భర్తీ చేయనున్న ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల పేర్లు ఖరారయ్యాయి. టీడీపీ నేత సీ రామచంద్రయ్య, జనసేన నేత పిడుగు హరిప్రసాద్ పేర్లను ఏపీ అధికార కూటమి ఖరారు చేసింది. ఈ ఇద్దరు నేతలు మంగళవారం నామినేషన్ వేయనున్నారు. ఈ కోటాలో ఎమ్మెల్సీలుగా ఉన్న సీ రామచంద్రయ్య, మహమ్మద్ ఇక్బాల్.. వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరటంతో వారిపై శాసనమండలి చైర్మన్ అనర్హత వేటు వేయటంతో ప్రస్తుతం ఆ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. అనర్హత వేటు పడిన రామచంద్రయ్యకే టీడీపీ అవకాశం ఇవ్వగా, రెండోస్థానాన్ని పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించారు.

---

## వీసీ రాజీనామాతో ఏఎన్‌యూలో సంబరాలు



గుంటూరు: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ఏఎన్‌యూ) వీసీ రాజశేఖర్ పదవి నుంచి తప్పుకోవటంతో విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. రాజీనామా చేస్తున్నట్లు రెండు రోజుల క్రితమే ప్రకటించిన ఆయన... సోమవారం ఆ బాధ్యతల నుంచి వైదొలిగారు. దీంతో వర్సిటీ ఉద్యోగులు, విద్యార్థి సంఘాల నేతలు సంబరాలు చేసుకున్నారు. యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద బాణసంచా కాల్చారు. వీసీ రాజశేఖర్ గతంలో వైసీపీకి అనుకూలంగా కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రాజధానులకు మద్దతుగా సదస్సులు పెట్టారు.

వర్సిటీలో వైఎస్సార్ విగ్రహం ఏర్పాటు చేసి సజ్జల రామకృష్ణారెడ్డి, వైసీపీ నేతలతో ఆవిష్కరింపజేశారు. విశ్వవిద్యాలయంలో ఆచార్యులు, ఉద్యోగుల నియామకాల విషయంలో పలు అక్రమాలకు పాల్పడ్డారు. రూసా నిధులను యూనివర్సిటీ అభివృద్ధి, విద్యా సంబధిత కార్యకలాపాల కోసం వినియోగించకుండా దారి మళ్లించారు. రాజకీయ కార్యకలాపాలకు విశ్వవిద్యాలయాన్ని వేదికగా మార్చారంటూ ఆయనపై పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. వీసీ రాజశేఖర్ రాజీనామాతో వర్సిటీకి మంచి రోజులు వచ్చాయని ఉద్యోగులు, విద్యార్థి సంఘాల నేతలు అంటున్నారు.

---

## అడిలైడ్ నగరంలో అంగరంగ వైభవంగా కూటమి విజయోత్సవ వేడుకలు

### సందడి చేసిన తెలుగు ఎన్‌ఆర్‌ఐలు

ఆస్ట్రేలియా (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా నెల రోజులు కావస్తున్న విదేశాల్లో విజయోత్సవ సంబరాలు కొనసాగుతునే ఉన్నాయి. తాజాగా ఆస్ట్రేలియాలోని అడిలైడ్ నగరంలో ప్రజాకూటమి విజయోత్సవ పేరిట ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా ఇటీవల మరణించిన అక్షర యోధుడు రామోజీ రావుకి ఘనంగా నివాళులు అర్పించి రెండు నిముషాలు పాటు మౌనం పాటించారు. రామోజీరావు లాంటి వ్యక్తి తెలుగువాడిగా పుట్టడం తెలుగువారు చేసుకున్న అదృష్టం అని కొనియాడారు. తెలుగు నియంతను నేలకు కరిపించడం కోసం చివరి క్షణం వరకు అక్షర పోరాటం చేసిన యోధుడు చిరస్మరణీయులు రామోజీ రావు అని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్‌ఆర్‌ఐలు తమవంతు సహకారం ఉంటుంది అని తెలిపారు.



ఈ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలతో కూటమి అభిమానులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. మహిళలు చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. సిడ్నీ యువ చిత్రకారిణి కుమారి సుమ గొలగాని చేతితో గీసి వేసిన చంద్రబాబు చిత్రపటాన్ని వేలం నిర్వహించారు. దీనిని మెల్బోర్న్ వాసి గోగినేని బాబు 35,000(550 $)రూపాయలకు దక్కించుకున్నారు. గత రెండు ఏళ్ల నుంచి అడిలైడ్ నగరంలో తెలుగు దేశం అభిమానులు అందించిన సహకారానికి, సమయానకి దక్షిణ ఆస్ట్రేలియా ప్రెసిడెంట్ నవీన్. నేలవల్లి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# రాష్ట్ర పునర్నిర్మాణంలో ఎన్నారైలు కీలక పాత్ర పోషించాలి

- పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి
- ప్రవాస ఆంధ్రుల పిలుపు
- రాష్ట్రంలో ఎన్డీయే విజయంపై మేరీ ల్యాండ్‌లో వేడుకలు



మేరిల్యాండ్ (చైతన్యరథం): రాష్ట్ర పునర్ నిర్మాణంలో ఎన్‌ఆర్‌ఐలు కీలక పాత్ర పోషించాలని ప్రముఖ వైద్యులు హేమ ప్రసాద్ యడ్ల పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఇందుకు ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రవాసాంధ్రులు సద్వినియోగం చేసుకుని రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని, రాజధాని అమరావతి నిర్మాణంలోనూ భాగస్వాములై... తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించడం పట్ల ప్రవాసాంధ్రుల ఆధ్వర్యంలో అమెరికాలోని మేరిల్యాండ్ లో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఎన్టీఆర్, రామోజీరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. పాలన ఎలా ఉండాలో, ముఖ్యమంత్రి ఎలా ఉండాలో చంద్రబాబును చూసి నేర్చుకోవాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ.. అరాచక, అభివృద్ధి నిరోధక శక్తులను సాగనంపడంలో ప్రజలు చైతన్యం చూపారు. రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగిందని తెలిపారు. గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. ఈ చారిత్రక విజయం అందించడంలో రామోజీరావు కీలకపాత్ర వహించారు. అక్షరాన్ని ఆయుధంగా మలచి, సమాజాన్ని అదిలించి కదలించి, ప్రశ్నించే తత్వాన్ని బోధించారు. ప్రజాస్వామ్యంలో ఆర్థిక నేరస్థులు, హంతకులకు చోటులేదని ఈ ఎన్నికలు రుజువు చేశాయి. ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోట్లూరి భాస్కర్ రావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో ఏమాత్రం పారిశ్రామిక అభివృద్ధి జరగలేదు. కొత్త పరిశ్రమలు రాకపోగా.. ఉన్న పరిశ్రమలను తరిమివేశారు. ప్రస్తుత చంద్రబాబు పాలనలో పారిశ్రామికీకరణ జరుగుతుంది. పారిశ్రామిక రంగానికి అన్ని విధాల ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్ రావుల, శివ నెలకుదిటి, సత్యనారాయణ మన్నె, భాను మాగులూరి, శ్రీనివాస్ దామ, రాజా రావులపల్లి, శివ నెల్లూరి, రాజశేఖర్ చెరుకూరి, హరీష్ కూకట్ల, శ్రీనివాస్ సామినేని, శ్రీను పోతు, సుందర్ క్రోసూరి, మురళి ముల్పూరి, హర్ష పేరమనేని తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి కేంద్రం చేయూత ఇవ్వాలి

**- టీడీపీపీ నేత లావు వినతి**



ఢిల్లీ: ఏపీ పునర్నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం చేయూత ఇవ్వాలని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు కృష్ణదేవరాయలు కోరారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానం సందర్భంగా లోకసభలో సోమవారం లావు మాట్లాడారు. ఏపీ ప్రజలు ఎన్డీఏ కూటమిపై నమ్మకంతో అఖండ విజయం అందించారన్నారు. ఏపీ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. పోలవరం,అమరావతి నిర్మాణం వేగంగా పూర్తి చేయడానికి నిధులు ఇవ్వాలని కోరారు. ఏపీకి రావాల్సిన రెవిన్యూ గ్రాంట్స్ విడుదల చేయాలని అన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన విద్యాసంస్థల నిర్మాణం వేగంగా చేయాలన్నారు. వైజాగ్ -చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పూర్తి చేస్తే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని లావు కృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి మోసం చేశాడు.. రియల్‌ఎస్టేట్ వ్యాపారి ఫిర్యాదు

నరసరావుపేట: ఏపీలో ప్రభుత్వం మారడంతో వైసీపీ ప్రభుత్వ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. జగన్ పార్టీ నేతలు ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. తాజాగా నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. గోపిరెడ్డిపై సోమవారం పల్నాడు ఎస్పీ మల్లికాగార్గ్‌కి ఈపూరు మండలం ఊడిచెర్లకి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి లక్ష్మణ్ నాయక్ ఫిర్యాదు చేశారు.
కాకాని వద్ద తన రియల్ ఎస్టేట్ వెంచర్‌కు రహదారి కోసం మాజీ ఎమ్మెల్యే రూ.55 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు.
మధ్యవర్తి దండా శివరామకృష్ణకి రూ. 30 లక్షలు ఇచ్చానని బాధితుడు చెప్పాడు. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి మరో రూ. 25 లక్షలు ఇచ్చానని అన్నారు. వెంచర్ అనుమతుల కోసం వివిధ దశల్లో వైసీపీ నేత ఇప్పల ధానారెడ్డి తన దగ్గర మొత్తం రెండున్నర కోట్ల రూపాయలు తీసుకున్నారని తెలిపారు. డబ్బులైనా ఇవ్వాలని లేదా తనకు రహదారి అయినా చూపించాలని అడిగితే తనను చంపేస్తామని బెదిరించారని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధితుడు లక్ష్మణ్ నాయక్ వేడుకున్నాడు.

## టీడీపీ నేతకు మంత్రి డోలా పరామర్శ

ఒంగోలు: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీడీపీ నాయకులను మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి పరామర్శించారు. కొండెపి నియోజకవర్గంలోని సింగరాయకొండ మండలం మూలగుంటపాడు వార్డ్ మెంబర్ సన్నెబోయిన వెంకట్రావు దంపతులు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన మంత్రి ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. వెంకట్రావు దంపతుల ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.



## విద్యుత్‌పై విచారణ కమిషన్ సబబే

**కేసీఆర్ పిటిషన్ కొట్టేసిన టీ హైకోర్టు**





హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు బిగ్ షాక్ తగిలింది. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ ఒప్పందాలు, కొనుగోళ్లపై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పవర్ కమిషన్‌ను రద్దు చేయాలంటూ కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. కమిషన్ ను కొనసాగించవచ్చునని స్పష్టం చేసింది. నిబంధనల మేరకే పవర్ కమిషన్ వ్యవహరిస్తోందని..కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్ కు విచార్హత లేదని అడ్వకేట్ జనరల్ వాదనలను హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం సమర్థించింది. విద్యుత్ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని కేసీఆర్ తరఫు న్యాయవాదుల వాదనతో హైకోర్టు విభేదిస్తూ పిటిషన్ ను కొట్టివేసింది. హైకోర్టులో పవర్ కమిషన్ విచారణకు లైన్ క్లియర్ కావడంతో త్వరలోనే కేసీఆర్‌కు మరోసారి పవర్ కమిషన్ నోటీసులు ఇవ్వనుంది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్ళు, ఒప్పందాలపై లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని కోరుతూ కేసీఆర్‌కు పవర్ కమిషన్ నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. పవర్ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ కేసీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ పిటిషన్ ను కొట్టివేసింది.

# పెరిగిన పింఛన్.. ఊరూరా సంబరం


పెన్షన్ పెంపుపై ఓ దివ్యాంగుడి ఆనందం


లబ్దిదారులకు మంత్రి గుమ్మడి సంధ్యారాణి


కోవూరులో పింఛన్ పంపిణీ చేసిన వేమిరెడ్డి దంపతులు


నగదు అందజేస్తున్న జ్యోతుల నెహ్రూ


ఎమ్మెల్యే విజయశ్రీ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ


రోళ్ల మండలంలో పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు


ఎమ్మెల్యే ఆదిమూలం ఆధ్వర్యంలో


ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల ఆధ్వర్యంలో


నగదు అందజేస్తున్న పాశం సునీల్


పింఛన్లు పంపిణీ చేస్తున్న సత్యానందరావు


గోపాలపురంలో ఎం.వెంకటరాజు, కేఎస్ జవహర్ పంపిణీ


బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ


శ్రీకాళహస్తిలో..


వెంకటగిరిలో చంద్రబాబుకు పాలాభిషేకం


పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కురుగొండ్ల

# పేదింటి పెన్నిధి చంద్రన్న



లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న హోంమంత్రి



ఉయ్యూరులో వై వి బి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో



పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



నరసరావుపేటలో ఫించన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే చదలవాడ



పింఛన్ పంపిణీ చేసిన గోనుగుంట్ల కోటేశ్వరరావు



నూజివీడులో మంత్రి కొలుసు పార్థసారథి



పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



గండి బాబ్జి ఆధ్వర్యంలో పింఛన్ పంపిణీ



తిరుపతిలో గొల్ల నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో



పింఛన్ ందజేస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు



కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పించన్ పంపిణీ



గుడివాడలో పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యలో పింఛన్ పంపిణీ



పింఛన్ పంపిణీ చేసిన వనమాడి కొండబాబు



పించన్ పంపిణీ చేస్తున్న చింతకాయల విజయ్

# పింఛన్ల పంపిణీతోనే మా సంక్షేమ, అభివృద్ధి పాలన మొదలైంది

- జగన్ రెడ్డి పింఛన్లను ఆశగా చూపి.. మోసం చేశారు
- ఎన్డీయే సర్కార్ కచ్చితంగా ప్రజా ప్రభుత్వం అవుతుంది
- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ధర్మవరం ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్
- ఆర్థిక సవాళ్లు ఉన్నా.. పింఛన్లు పెంచాం.. సత్యకుమార్



ధర్మవరం (చైతన్యరథం): పింఛన్ల పంపిణీతోనే మా సంక్షేమ, అభివృద్ధి పాలన మొదలైందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తో కలసి ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం బత్తలపల్లి మండలం వేల్పుమడుగు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఇద్దరు నేతలు పాల్గొన్నారు. ముందుగా ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటాలకు లబ్ధిదారులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం ధర్మవరం మండలం నాగలూరు గ్రామంలో పింఛన్లు పంపిణీ చేశారు. ధర్మవరం పట్టణంలోని 35 వవార్డ్ లక్ష్మీనగర్, 36వ వార్డు కొత్తపేట, 19 వవార్డ్ ఇందిరానగర్ ఎస్సీ కాలనీ, 6 వవార్డ్ శివానగర్, 7 వవార్డ్ శంకరా పురంలో జనసేన నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఆ తర్వాత శివానగర్ లో ఉన్న నాగులకట్ట వద్ద చేనేత కార్మికుల సమస్యలపై ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ చంద్రబాబు మాట ఇస్తే.. దాని మీద కట్టుబడి ఉంటారని.. దానికి ప్రత్యక్ష ఉదాహరణ పింఛన్ల పెంపేనన్నారు. ఏపీ ప్రజలంతా గత పాలనలో వివక్షకు గురయ్యారు. ఇది ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తొలి కార్యక్రమం అన్నారు. ఆరోజు ఎన్టీఆర్ 35రూపాయలతో పింఛన్ల వ్యవస్థను ప్రారంభించారని... దానిని 4వేలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్ రెడ్డి పింఛన్లను ఆశగా చూపి.. మోసం చేశారన్నారు. ఏప్రిల్ నుంచి పెంచిన మొత్తాన్ని అందజేస్తున్నామన్నారు. ప్రజల సమస్యల గురించి ఆలోచిస్తున్న ప్రభుత్వం ఇది అని.. ఎన్డీఏది కచ్చితంగా ప్రజా ప్రభుత్వం అవుతుందన్నారు. ఐదేళ్లలో రాష్ట్రం వెనుకబాటుతనానికి గురైందని... దీని నుంచి గట్టెక్కించి... ప్రగతి వైపు నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారన్నారు...

**ఆర్థిక సవాళ్లు ఉన్నా.. పింఛన్లు పెంచాం.. మంత్రి సత్యకుమార్**

ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సవాళ్లు ఉన్నా.. పింఛన్లను పెంచామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. గత ఐదేళ్లలో ఆర్థిక విధ్వంసం జరిగిందని.. దీనిని సెట్ చేసే బాధ్యత ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు తీసుకున్నారన్నారు. ఇవాళ పార్టీలకు, వర్గాలకు అతీతంగా పింఛన్లు అందిస్తున్నామన్నారు. పింఛన్లు ఇవ్వడంలో ఎలాంటి వివక్షకు తావు లేదన్నారు. ఆరోగ్యశాఖలో చాలా సవాళ్లు ఉన్నాయని.. అన్నింటినీ అర్థం చేసుకుంటున్నానన్నారు. ధర్మవరం ప్రజలు నన్ను గెలిపించారని.. ఇక్కడ ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు చంద్రబాబు

- టీడీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం
- మైలవరంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎం. థారునాయక్



మైలవరం (చైతన్యరథం): ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు చంద్రబాబు అని, టీడీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని... చేతల ప్రభుత్వమని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం. థారునాయక్ స్పష్టం చేశారు. సోమవారం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం థారు నాయక్ మాట్లాడుతూ... గతంలో ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్, మే,జూన్ నెలలకు1,000 రూపాయల చొప్పున పెరిగిన పెన్షన్ 4,000 రూపాయలతో కలిపి 7 వేల రూపాయలు పెన్షన్ అందించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని రానున్న రోజుల్లో 18 సంవత్సరాల దాటిన ప్రతి మహిళకు 1,500 రూపాయలు, సంవత్సరానికి మూడు సిలిండర్లు, తల్లికి వందనం కింద చదువుకునే ప్రతి విద్యార్థి తల్లికి 15,000 వేల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి 20వేల రూపాయలు అందించే కార్యక్రమాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు చేపట్టబోతున్నారని అన్నారు. పెన్షన్ల పంపిణీ సందర్భంగా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ , యం.దారు నాయక్ టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు, జనసేనా, బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పెంచాం... పొద్దు పొద్దున్నే అందించాం

- టీడీపీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): 2024 టీడీపీ మ్యానిఫెస్టోలో ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచామని... పొద్దు పొద్దున్నే అందించామని మేడా రామకృష్ణ అన్నారు. మన ఏపీలో మొదటగా పెన్షన్ ఇచ్చింది తెలుగుదేశం పార్టీయే అని గుర్తు చేశారు. సోమవారం ఫిరంగిపురం మండల కేంద్రం 1వార్డు, గ్రామంలో ఎస్టీ కాలనీలలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మేడా రామకృష్ణ పాల్గొన్నారు. వైసీపీ హయంలో పెన్షన్ వెయ్యి పెంచడానికి నాలుగేళ్లు పట్టిందని రామకృష్ణ విమర్శించారు.

## సామాజిక పెన్షన్ల పంపిణీ వేళ పండుగ వాతావరణం

- లబ్ధిదారులకు పెన్షన్ అందించిన యరపతినేని శ్రీనివాసరావు, జంగా కృష్ణమూర్తి



పిడుగురాళ్ల (చైతన్యరథం): పెదపండుగ ముందే వచ్చింది... వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలతో వివిధ స్థాయిల్లో ఇస్తున్న సామాజిక పెన్షన్ల పంపిణీతో రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం పిడుగురాళ్ల పట్టణంలో మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తితో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఎన్నికల హామీల్లో భాగంగా చంద్రబాబు ఇచ్చిన మాటను నిలుపుకున్నారని, పెంచిన రూ.4 వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు కలిపి మొత్తం రూ.7 వేలు అందించడం ఒక చరిత్ర అని అన్నారు. రూ.1000 పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు జగన్ ప్రభుత్వం అపసోపాలు పడిందని, కానీ టీడీపీ ప్రభుత్వం మొదటి నెలలోనే రూ.1000 పెంచి రూ.4 వేలు అందిస్తుందని తెలిపారు. సామాజిక పెన్షన్లు ఇంతటి స్థాయిలో ఒకేరోజు అందించడం గొప్ప విషయమని ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని తాము నిలబెట్టుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పోలవరం కాలవపై మోటర్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయండి

- టీడీపీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వినతి



గన్నవరం (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గం లోని పోలవరం పరివాహక మెట్ట గ్రామాల్లో పంటలను కాపాడేందుకు పోలవరం కాలువపై మోటార్ల ఏర్పాటుకు సహకరించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. గన్నవరం నియోజకవర్గం లోని బాపులపాడు ఉంగుటూరు గన్నవరం విజయవాడ రూరల్ మండలాల్లోని మెట్ట గ్రామాలకు గతంలో నాగార్జునసాగర్ కాలువల ద్వారా సాగునీరు అందేదని, పోలవరం కుడికాలువ తవ్వకంతో సాగర్ కాలువకు పోలవరం కాలువ అడ్డుగా రావటంతో సాగర్ నీరు గన్నవరం నియోజక వర్గంలోని మెట్ట గ్రామాల భూములకు చేరటం లేదన్నారు. దీంతో ఆయా గ్రామాల పరిధిలోని 12,570 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని తెలిపారు. రైతులు సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు పోలవరం కాలువపై మోటర్లు ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందించాల్సి ఉందన్నారు. ఇందుకోసం బాపులపాడు మండలంలో 57 మోటార్లు, గన్నవరం మండలంలో 63 మోటర్లు, విజయవాడ రూరల్ మండలంలో ఏడు మోటర్లు ఏర్పాటు చేసే రైతులకు సాగునీరు అందించాలన్నారు. గన్నవరం మండలంలో నాలుగు చోట్ల రెగ్యులేటర్ నిర్మాణం జరిగిందని రెగ్యులేటర్లకు అనుసంధానంగా కాలువల తవ్వకం పనులు చేపట్టాల్సి ఉందన్నారు. వెరసి ఈ మొత్తం పనులకు అధికారులతో అంచనాలు రూపొందించగా రూ.1.10 కోట్లు ఖర్చు అవుతుందని నీటిపారుదల శాఖ అధికారులు అంచనాలు రూపొందించినట్లు వివరించారు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేసి ఖరీఫ్ పంటలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను ఐటీ శాఖామంత్రి నారా లోకేష్,నీటిపారుదల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు లకు యార్లగడ్డ ఫోన్లో వివరించగా విజయవాడ ఎస్ఈ కి అంచనాలను అందించాలని సూచించారు. వారి సూచనల మేరకు సోమవారం ఉదయం విజయవాడలోని ఎస్ఈ కార్యాలయంలో ఎస్ఈ కి వినతి పత్రంతోపాటు,అంచనాలను యార్లగడ్డ అందచేశారు.

## డెంగ్యూ ఫ్రీ స్టేట్‌గా ఏపీ

- ఇంటింటికి చైతన్యంతోనే స్వచ్ఛత సాకారం
- ప్రభుత్వ చొరవతోనే మెరుగైన సమాజం సాధించగలం
- డెంగ్యూ నిర్మూలన మాసోత్సవాల్లో కలెక్టర్ శ్రీ కేశ్ బాలాజీ, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



నరసరావుపేట (చైతన్యరథం) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మాత్రమే వ్యాధులను నివారించగలమని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో నిర్వహించిన డెంగ్యూ నిర్మూలన మాసోత్సవాల్లో పాల్గొన్నారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.గతంలో దోమల పై దండయాత్ర, జన్మభూమి లాంటి కార్యక్రమాలతో వ్యాధుల నివారణకు చంద్రబాబు అధిక ప్రాధాన్యమి చ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ పరంగా పిలుపునిచ్చారు.కానీ జగన్ రెడ్డి ఆయా కార్యక్రమాలను గాలికి వదిలేసి,వాటిలో కూడా కాసుల కక్కుర్తికి తెరలేపారన్నారు. చంద్రబాబుకు ప్రజల పట్ల ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉంది కాబట్టే ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ..స్వచ్ఛతకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధుల నివారణకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. అధికారంలోకి వచ్చీ రాగానే ప్రజల ఆరోగ్యం పై పెద్దగా దృష్టి పెట్టామన్నారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో,ప్రతి వార్డులో కూడా స్వచ్ఛత కార్యక్రమాలకు ప్రజల సహకారం కూడా అవసరమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో కపిలవాయి విజయ్ కుమార్,వేల్పుల సింహాద్రి యాదవ్, మన్నవ మోహన్ కృష్ణ, వైద్యులు పాల్గొన్నారు.

## పేదింటికి పెదపండుగ ముందే వచ్చింది

**- నరసరావుపేటలో మన్నవ మోహనకృష్ణ ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ**



నరసరావుపేట (చైతన్యరథం) : రాష్ట్రంలో పండుగ వాతావరణం ఏర్పడిందని, ఒకేరోజు 65,18,496 మందికి పెన్షన్ పంపిణీ చేయడం రికార్డు అని టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. పేదింటి పెద్దకొడుకు చంద్రన్న అని ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్ రూ.4 వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు రూ.1000 చొప్పున మొత్తం జూలై 1వ తేదిన లబ్ధిదారులకు అందజేయడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. సోమవారం పట్టణంలోని లబ్దిదారులు ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పేదింటికి పెదపండుగ ముందే వచ్చిందని, చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు.

# అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన చంద్రన్న

**- నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్లా మాధవి**




గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో పెన్షన్లను భారీగా పెంచి, వారికి ఒకటో తేదీన ఉదయం 6.00 గంటలకే నేరుగా, లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేసి పెన్షన్ల పెంపు అసాధ్యం అనుకున్న దానిని సుసాధ్యం చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం మొత్తం పర్యటించి, లబ్ధిదారుల ఇండ్లకు నేరుగా వెళ్లి గళ్ళా మాధవి పెన్షనలను పంపిణి చేసారు. నగరంపాలెం 3 బొమ్మల సెంటర్, వేణుగోపాల నగర్, గుజ్జనగుండ్ల సెంటర్, వేళాంగిణి నగర్ లలో కృతజ్ఞతా సభలు నిర్వహించి, ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు వృద్ధులు, వికలాంగులు, ఒంటి మహిళలు ఇతర లబ్ధిదారులు పాలాభిషేకం నిర్వహించారు. 35వ డివిజన్ పట్టాభిపురంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి, నగర మునిసిపల్ కమిషనర్ కీర్తి చేకూరి హాజరయ్యారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఉదయం 6.00 గంటల నుండే పెన్షన్ల పంపిణి కార్యక్రంలో పాల్గొంటుంటే లబ్ధిదారుల కళ్ళలో కనిపిస్తున్న ఆనందం వెల కట్టలేనిది రూ. 200/- లు పెన్షనలు రూ.2000/- చేసింది చంద్రబాబే అని, గత పాలకులు రూ. 1000/- లు పెంచటానికి 5ఏళ్ళు పడితే, చంద్రబాబు ఒక్క సంతకంతోనే రూ 1000/- లు పెంచి, బోనస్ గా రూ 3000/- లు ఇచ్చి పేదల గుండెలో చిరస్థాయిగా నిలిచిపోయారని, 65లక్షల మందికి పైగా పెన్షన్ దారులకు పెన్షన్ డబ్బులు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో అర్హత ఉన్న చాలామందికి పింఛన్లు తొలగించారు. 13 లక్షల కోట్లు అప్పులు ఉన్న ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని, ఇవాళ పింఛన్ల పంపిణీతో మా హామీలు నెరవేర్చడం ప్రారంభమైందన్నారు.

# ఎన్టీఆర్ భరోసా ప్రతి పేదింటికీ ఆర్థిక వెసులుబాటు



**- అవ్వాతాతల కళ్ళల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**- ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని గొట్టిపాటి లక్ష్మీ హామీ**

దర్శి (చైతన్యరథం): ఎన్టీఆర్ భరోసా ప్రతి పేదింటికీ ఆర్థిక వెసులుబాటు కల్పిస్తుందని, అవ్వాతాతల కళ్ళల్లో ఆనందం వెల్లివిరియాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ పథకాన్ని సోమవారం ప్రకాశం జిల్లా, దర్శి నియోజకవర్గం, రాజంపల్లిలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజ నేయులతో కలిసి ఆమె చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అవ్వాతాతలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ పింఛను మొత్తాన్ని రూ. 4 వేలకు పెంచి ఏప్రిల్, మే, జూన్ నెలకి సంబంధించిన బకాయిలు మొత్తం రూ. 7 వేలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. దర్శి నియోజకవర్గంలో అన్ని విభాగాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పింఛను మొత్తాన్ని పెంపొందించడం అనేది సమాజంలోని పేద, బలహీనవర్గాల కష్టాలను, ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు, అంగవైకల్యం ఉన్నవారి కష్టాలను తీర్చడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు ఒకప్రధాన సంక్షేమ చర్యగా చెప్పుకోవాలన్నారు. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించేందుకు, ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ, వృద్ధులు, వితంతువులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, మత్స్యకారులకు సామాజిక భద్రత పెన్షన్ల మొత్తాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. నియోజకవర్గం పరిధిలో దొనకొండ, కురిచేడు, దర్శి, ముండ్లమూరు, తాళ్ళూరుతో కలిపి 5 మండలాల్లో మొత్తం 30, 676 మంది లబ్ధిదారులకు రూ. 20, 07,48,000లు నగదును సోమవారం పంపిణీ చేశామని గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు.

**ఇంటింటికి తాగునీరు అందిస్తాం**

ప్రతి ఇంటికి కులాయి ప్రతి ఒక్కరికి తాగునీరు లక్ష్యంగా మన ప్రభుత్వం పనిచేస్తుంది తెలుగుదేశం- జనసేన -బీజేపీ కూటమి నేత గొట్టిపాటి లక్ష్మీ వ్యాఖ్యానించారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేయడమే మన ప్రభుత్వ ధ్యేయమని ఆమె వివరించారు. దర్శి పట్టణంలో శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తాను అత్యంత ప్రాధాన్యాత ఇస్తానని వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఆమె దర్శి పట్టణంలో పర్యటించారు. ప్రజలకు తాగునీటి సమస్యలు రాకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు ప్రభుత్వ సహకారంతో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళతామని గొట్టిపాటి లక్ష్మీ వివరించారు. తాగునీరు అందించే కార్యక్రమంలో తొలి అడుగులు భాగమే ఎన్టీఆర్ సుజల పథకమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు , సీనియర్ టీడీపీ నాయకులు నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతి ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి కుటుంబాన్ని జిల్లా నుంచి బహిష్కరించాలి

**- పుంగనూరు తన జాగీర్ అని భ్రమల్లో ఉన్న పెద్దిరెడ్డి**

**- టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మండిపాటు**




**చిత్తూరు (చైతన్యరథం):** పెద్దిరెడ్డి కుటుంబాన్ని జిల్లా నుంచి బహిష్కరించాలని పుంగనూరు ఇంకా తన జాగీర్ అనే భ్రమల్లో పెద్దిరెడ్డి ఉన్నాడని టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుంబం కారణంగా శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని, అధికారంలో ఉన్న సమయంలో ఇష్టానుసారంగా నియోజకవర్గాన్ని దోచుకున్న ఆయన కుటుంబం... ఇప్పటికి కూడా అదే రాచరికపు పోకడలు పోతుందన్నారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజలు తమకు 40 శాతం ఓట్లు వేశారని, రాజ్యాంగ హక్కులు తమకు ఉన్నాయని వైసీపీ నేత మిధున్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మా నియోజకవర్గానికి రావొద్దని ప్రజలు హెచ్చరిస్తున్నప్పటికి, బలవంతంగా ప్రజల్ని రెచ్చగొట్టేందుకు పుంగనూరులో పర్యటిస్తానని ప్రకటించడం దారుణమన్నారు. నియోజకవర్గంలో గొడవలకు కారణమైన పెద్దిరెడ్డి కుటుంబం నేడు విలువల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా పుంగనూరు నియోజకవర్గంలో అరాచకం సృష్టించిన పెద్దిరెడ్డి కుటుంబం.... ప్రజలకి కనీస స్వేచ్ఛ లేకుండా చేసి దాదాపు 2,000 మంది పైన 307 కేసులు పెట్టి తమ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని అన్నారు. పెద్దరెడ్డి కుటుంబ రాజకీయ జీవితం ఇక ముగిసిన అధ్యాయమని, ఇక రాజకీయ సన్యాసం తప్పదని సప్తగిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టీడీపీ బీసీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, మైనారిటీ సెల్ నాయకుడు జాఫర్, టీడీపీ పూతలపట్టు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, టీడీపీ నాయకుడు కృష్ణమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో పెన్షన్లు అందజేత

**- పాల్గొన్న మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా**



కొండేపి (చైతన్యరథం): ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్రంలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమం, విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సంక్షేమం, సచివాలయం మరియు గ్రామ వాలంటీర్ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం ఉదయం దర్శి నియోజక వర్గం, దర్శి మండలం, రాజంపల్లి గ్రామంలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు ఫించన్ నగదును మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అందచేసారు. ఈ సందర్భంగా మంత్రి డా. బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు అందచేసే కార్యక్రమం జరుగుచున్నదన్నారు. ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు పూర్తి కాకుండానే ఇచ్చిన హామీని అమలు చేయడంతో పేద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.

# రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులను త్వరగా పూర్తి చేయండి

**- ఎం.పి బస్తిపాటి నాగరాజు**



**కర్నూలు (చైతన్యరథం):** మండలంలోని పంచలింగాల గ్రామంలో నిర్మాణం లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ని త్వరగా పూర్తి చేయాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రులు సోమన్న, రవనీత్ సింగ్ లతో పాటు రైల్వే బోర్డు ఛైర్మన్ జయవర్మ సిన్హాను కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా డిల్లీలో ఉన్న ఎం.పి వారి వారి కార్యాలయాల్లో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు...ఈ సందర్భంగా ఆయన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులకు సంబంధించి వారితో చర్చించారు.. అనంతరం ఎం.పి నాగరాజు మాట్లాడుతూ 2014 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కర్నూలు మండలంలోని పంచలింగాల గ్రామంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయగా ఇంత వరకు పనులు పూర్తి కాక మధ్యలోనే నిలిచిపోయాయన్నారు..

ఈ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రుల తో రైల్వే బోర్డ్ ఛైర్మెన్ దృష్టికి తీసుకెళ్లానన్నారు..దీని పై స్పందించిన కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి సంబంధించిన పనులను తక్షణమే పరిశీలించి నివేదికను ఇవ్వాలని తన బృందాన్ని ఆదేశించినట్లు నాగరాజు తెలిపారు.

## అతిసార వ్యాధి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టండి

**- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ (చైతన్యరథం): అతిసార (డయేరియా) వ్యాధి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని వైద్యాధికారులు, తదితర సిబ్బందిని నందిగామ నియోజకవర్గ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆదేశించారు. సోమవారం నాడు నందిగామ మండలంలోని లింగాలపాడు పీ హెచ్ పి సందర్శించారు. ఈ సందర్భంగా "అతిసార వ్యాధి నుండి మన పిల్లలను రక్షించండి'' గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం పీహెచ్సీ వైద్యాధికారులు, సిబ్బందితో ఆమె మాట్లాడారు. అతిసార కేసులు నమోదు కాకుండా ఆయా ప్రాంతాల్లో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పీహెచ్సీల్లో ఓఆర్ఎస్, ఐవీ ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామాల్లో పర్యటించి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. పంచాయతీ అధికారులను సమన్వయం చేసుకుని ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు జూలై 1 నుంచి ఆగస్ట్ నెలాఖరు వరకు అతిసార నివారణ కార్యక్రమం చేపట్టాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు.

## మాట తప్పని చంద్రన్న..

**- ఇంటింటికి వెళ్లి పెన్షన్ నగదు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**





సత్యవేడు (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ మొత్తాన్ని 3 వేలు నుండి 4 వేలు కు పంపిణీ చేసి మాట తప్పని ముఖ్యమంత్రిగా ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. అలాగే దివ్యాంగులకు పెన్షన్ రూ.6 వేలు వంటి ఇతర పెన్షన్లను సైతం హామీ మేరకు పెంచి నేడు రాష్ట్రం మొత్తం పంపిణీ చేస్తూ ప్రజా పట్ల తమ అధినేతకు ఉన్న విశ్వసనీయతను చాటుకున్నారన్నారు. సోమవారం ఉదయం నారాయణవనం తేరు వీధిలో ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ పెన్షన్ పథకం నగదును లబ్ధిదారులకు సత్యవేడు ఎమ్మెల్యే కొనేటి ఆదిమూలం పంపిణీ చేశారు. అంతకు ముందు తేరు వీధిలోని టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి గజమాల వేసి ఎమ్మెల్యే ఫించన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## హామీ అమలుచేసిన సీఎం చంద్రబాబు

**- లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు**



కాకినాడ (చైతన్యరథం) : ఇచ్చిన హామీలను అమలు చేసే నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మాట ఇచ్చిన ప్రకారం సామాజిక పింఛను రూ. 4వేలు చేసి బకాయిలతో సహా రూ. 7వేలు చెల్లించారని కొనియాడారు. నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండపాక సుబ్బు ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయిరాం వర్మ, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పులి పద్మకుమారి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పు మురళీకృష్ణ, రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు, కాకినాడ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ బత్తుల ప్రసాదులతో కలిసి స్థానిక సచివాలయంలో చంద్రబాబు కటౌట్ కి పాలాభిషేకం పూలమాలలు వేసి సచివాలయం సిబ్బంది మరియు పెన్షన్ దారులతో హారతులు ఇచ్చి పింఛన్ దారులకు పింఛన్ నగదు పంపిణీ చేశారు.

# వృద్ధురాలి కాళ్లుకడిగి పెన్షన్ అందజేసిన బుద్ధా వెంకన్న

**- మాట ఇచ్చాం... మాట నిలుపుకున్నామని వెల్లడి**



విజయవాడ (చైతన్యరథం): ఏపీలో ప్రస్తుతం ఏ గ్రామం, ఏ పట్టణం చూసినా పండుగ వాతావరణం నెలకొంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జూలై 1వ తేది ఉదయం 6 గంటలకు ఎన్టీఆర్ భరోసా పేరుతో ఇంటి వద్దకే పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం పెనుమాక గ్రామంలో ప్రారంభించారు. ఈ మేరకు పెరిగిన పెన్షన్ రూ.4 వేలతో పాటు, ఏప్రిల్, మే, జూన్ నెలలకు కలిపి మొత్తం రూ.7 వేలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ క్రమంలోనే ఏపీ వ్యాప్తంగా పలువురు నాయకులు వారివారి నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. సోమవారం ఉదయం 6 గంటలకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఉత్తరాంధ్ర టీడీపీ ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టీడీపీ నాయకులు చెన్నుపాటి శ్రీనివాసరావు 52వ సచివాలయం నెంబర్ 114, మల్లికార్జున పేట, నాలుగు పంపులు సెంటర్ వద్ద ఓ వృద్ధురాలి కాళ్లు పాలతో కడిగి పెన్షన్ అందజేశారు. ఆ వృద్ధురాలిని పూలమాలతో సత్కరించి పెరిగిన రూ.7 వేల పెన్షన్ అందించారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే లబ్దిదారులకు రూ.7 వేలు పెన్షన్ అందించామని బుద్దా వెంకన్న తెలిపారు. టీడీపీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు చంటి, కొట్టేటి హనుమంతరావు, గణప రాము, పల్లంటి గంగాధర్, ఈగల సాంబ, నందం భవాని ప్రసాద్, తుపాకుల వెంకటేశ్వర్లు, చిన్ని మున్ని, సురభి బాలు, మాచర్ల నరసింహారావు, పట్నాల రమణ, బాబురావు, కోసూరు నూకరాజు, గుర్రం వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి పెద పండుగ ముందే వచ్చింది

**- పేదింటి పెద్దకొడుకు మన చంద్రన్న**

**- ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేపట్టిన మాజీమంత్రి నెట్టెం రఘురామ్**



జగ్గయ్యపేట (చైతన్యరథం): రాష్ట్రానికి పెదపండుగ ముందే వచ్చిందని, పేదింటి పెద్దకొడుకు మన చంద్రన్న అని మాజీమంత్రి నెట్టెం రఘురామ్ కీర్తించారు. ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్ రూ.4 వేలతో పాటు, ఏప్రిల్, మే, జూన్ నెలలు కలిపి మొత్తం రూ.7 వేలు పెన్షన్ అందించడంతో లబ్ధిదారుల్లో ఆనందానికి అవధులు లేవన్నారు. రాష్ట్రం మొత్తం నేడు ఒక పండుగ వాతావరణంలో మునిగిపోయిందన్నారు. సోమవారం ఉదయం జగ్గయ్యపేటలోని 10,11 వార్డులు, గండ్రాయి గ్రామంలో ఇంటింటికి వెళ్లి రఘురామ్ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు మొదటి నెలలోనే రూ.7 వేల పెన్షన్ ఇవ్వడం సంతోషంగా ఉందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, గతంలో రూ.250 ఇచ్చేందుకు జగన్ ప్రభుత్వం అపసోపాలు పడిందన్నారు. సంక్షేమానికి తామే బ్రాండ్ అంబాసిడర్స్ అంటూ పదేపదే చెప్పుకున్న వైసీపీ నేతలకు ఇది చెంపపెట్టులాంటిదన్నారు. వాలంటీర్లు లేకపోతే పెన్షన్ల పంపిణీ సక్రమంగా జరగదంటూ పెద్దఎత్తున దుష్ప్రచారం చేసిన వైసీపీ నేతలు ఇప్పుడేం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు. సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం దివంగత ఎన్టీఆర్ రూ.35లతో ప్రారంభించారని, కాంగ్రెస్ హయాంలో రూ.200గా ఉన్న పెన్షన్ ను రూ.1000కి, తరువాత రూ.2వేలకు, అనంతరం రూ.4 వేలకు పెంచిన ఘనత చంద్రబాబుదేనన్నారు. నాడు కాంగ్రెస్, వైసీపీ ప్రభుత్వాల్లో లబ్ధిదారులకు కేవలం సరాసరి రూ.250 మాత్రమే పెన్షన్ పెంచి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. సామాజిక న్యాయం ఒక్క టీడీపీతోనే సాధ్యమని, రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనేనని నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెలరోజుల్లోనే హామీలు సాకారం చేస్తున్న సీఎం చంద్రబాబు

**- పెంచిన మొత్తంతో కలిపి పింఛన్లు పంపిణీ చేసిన ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోపే అమలు చేసి చూపిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. సంక్షేమశకానికి నాంది పలికిన రోజుగా జులై-1 రాష్ట్ర చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోతుందని అన్నారు. పేదరికం నిర్మూలన, ప్రతిఒక్కరు ఆత్మగౌరవంతో జీవించే దిశగా ఈరోజు రాష్ట్రం కొత్త ప్రయాణం మొదలైందని తెలిపారు. సోమవారం చిలకలూరిపేట 7, 9 వార్డుల్లో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. లబ్ధిదారులందరికీ పెంచిన రూ. 1000, గడిచిన 3నెలల మొత్తం కలిపి ఒకేసారి రూ.7 వేలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో ప్రజలకు పండగ, స్వాతంత్ర్యం వచ్చినట్లు, కష్టాల నుంచి బయటపడ్డట్లు భావిస్తున్నారన్నా రు. అవ్వాతా తల కళ్లల్లో ఆనందం నింపడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, ఆ దిశగానే ఇచ్చి న హామీలు అమలుకు 5ఏళ్లు తీసుకోకుండా నెలలోనే నిజం చేసి చూపించామన్నారు. ఆర్థిక ఇబ్బందులు న్నా వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు చిరునవ్వులు చిందించడానికి చర్యలు చేపట్టామన్నారు ప్రత్తిపాటి. సుమారు రూ.4,200 కోట్లతో పేదలకు పింఛన్ల అందిస్తున్న శుభతరుణాన ఎవరి ముఖం చూసినా ఆనందం, నవ్వులే కనిపిస్తుండడం సంతోషంగా ఉందన్నారు.

2 లక్షలమంది సిబ్బంది ఉంటే పింఛన్లు పంపిణీ చేయడానికి వాలంటీర్లు అంటూ కుంటిసాకు చెప్పి ఎన్నికలకు ముందు వైసీపీ ప్రభుత్వం 34 మంది ప్రాణాలు బలిగొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై రాష్ట్రంలో వారి పేరు చెప్పకుండా ఉంటేనే మంచిదన్నారు. త్వరలో వైకాపా కనుమరుగైనా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారు. వారి అయిదేళ్ళ అరాచక పాలనలో ఎవరూ గౌరవంతో బతికే పరిస్థి తి లేకుండా చేయడంతోనే విముక్తి కోసం ప్రజలంతా ఓటుతో బుద్ధి చెప్పారన్నారు ప్రత్తిపాటి. రాష్ట్రవ్యాప్తంగా 65.18 లక్షలమందికి పండగ వాతావరణంలో పంపిణీ చేస్తున్న పింఛన్లు రూ.4 వేలులో రూ.2900 తెలుగుదేశం, చంద్రబాబు చేతుల మీదుగానే పెంచడం చరిత్రగా అభివర్ణించారాయన. అదీ తెలుగుదేశం పార్టీ గొప్పతనం, పేదవాడిని ఆదుకునే మంచి మనసున్న నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు.

ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని, సంపదను పెంచాలని.. దాన్ని పేదలకు అందే విధంగా చేయడమే ఏకైక లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలన్న, అమరావతి, పోలవరం పూర్తి కావాలన్న, పేదల కళ్లల్లో ఆనందం చూడాలన్న తెలుగుదేశంతోనే సాధ్యమని ప్రజలంతా భావిస్తున్నట్లు తెలిపారు ప్రత్తిపాటి. చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లతో ముందుకు పోవడం, పేదవాడి కళ్లల్లో ఆనందం చూడటమే ఈ ప్రభుత్వం లక్ష్యమన్నారు.

# లోక్‌సభలో రాహుల్ వర్సెస్ మోదీ

- మతపరమైన ఫొటోలు చూపించిన ప్రతిపక్షనేత
- ప్రసంగాన్ని అడ్డుకొని అభ్యంతరం చెప్పిన ప్రధాని
- రాహుల్ క్షమాపణలు చెప్పాలని అమిత్ షా డిమాండ్



ఢిల్లీ : దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేసిందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. భారత్ అనే భావన, రాజ్యాంగంతోపాటు భాజపా ఆలోచనలను ప్రతిఘటించిన లక్షలాది మందిపై గత పదేళ్లలో క్రమపద్ధతిలో దాడి జరిగిందని ఆరోపించారు. తానూ బాధితుడినేనని... తనపై 20కిపైగా కేసులు మోపారన్నారు. "నాకు రెండేళ్ల జైలుశిక్ష పడింది. నా ఇల్లు తీసేసుకున్నారు. ఈడీ ఆధ్వర్యంలో 55 గంటల పాటు విచారణ ఎదుర్కొన్నా" అని రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్ ప్రసంగించారు. ప్రతిపక్షంలో ఉండటం గర్వంగా, సంతోషంగా ఉందని పేర్కొంటూ, అధికారంలో కంటే ఇదే ఎక్కువ విలువైనదని, ఇందులో 'సత్యం' ఉందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ఎంపీ మాట్లాడుతుండగా ప్రధాని సహా భాజపా ఎంపీలు పదే పదే అభ్యంతరం తెలపడం గమనార్హం. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్, భాజపాపై విమర్శలు గుప్పించిన రాహుల్ గాంధీ... సభలో కొన్ని మతపరమైన ఫొటోలను చూపించారు. దీనిపై అధికార పక్షం నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. సభలో ఇలాంటి మతపరమైన ఫొటోల ప్రదర్శనకు నిబంధనలు అంగీకరించవని స్పీకర్ ఓం బిర్లా వారించారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలగజేసుకుని రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. హిందువులను హింసావాదులుగా రాహుల్ పేర్కొనడం ఆమోదనీయం కాదని దుయ్యబట్టారు. అటు కేంద్ర మంత్రి అమిత్ షా సైతం విపక్ష నేత క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఎమర్జెన్సీ, 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లకు కారకులైన వారికి అహింస గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. అయితే... తాను భాజపాను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశానని... ఆ పార్టీ, ఆర్‌ఎస్‌ఎస్‌లే మొత్తం హిందూ సమాజం కాదని రాహుల్ తెలిపారు. అన్ని మతాలు ధైర్యం, నిర్భయత, అహింస సందేశాలను చాటి చెబుతున్నాయన్నారు. "రాష్ట్రపతి ప్రసంగంలో నీట్, అగ్నివీర్‌ల ప్రస్తావన లేదు.

ప్రొఫెషనల్ పరీక్ష అయిన నీట్‌ను కమర్షియల్‌గా మార్చారు. గతంలో తీసుకొచ్చిన రైతు చట్టాల వల్ల 10 మంది అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు. వారికి సంతాపంగా సభలో మౌనం కూడా పాటించలేదు. భాజపా హయాంలో సంస్థలు నిర్వీర్యమయ్యాయి. దేవుడితో ప్రత్యక్షంగా మాట్లాడతానని స్వయంగా ప్రధాని చెప్పారు. భాజపా ప్రభుత్వం... జమ్మూకశ్మీర్‌ను రెండు ముక్కలు చేసింది. అల్లర్లతో మణిపుర్ అట్టుడికి పోయినా... ఇప్పటివరకు ప్రధాని వెళ్లలేదు. అక్కడ నా కళ్లముందే పిల్లలపై బుల్లెట్ల వర్షం కురిసింది. నోట్ల రద్దు వల్ల యువత ఉపాధి కోల్పోయింది. జీఎస్టీ వల్ల వ్యాపారులు, ప్రజలు అనేక 'బాధలు పడ్డారు. వీటి వల్ల దేశప్రజలకు కలిగిన లాభం ఏంటి?" అని రాహుల్ ప్రశ్నించారు.

# కొత్త నేర చట్టాలతో త్వరగా న్యాయం

- ప్రతిపక్షాలది అనవసర ఆరోపణలు
- హోంమంత్రి అమిత్ షా



ఢిల్లీ: కొత్త నేర, న్యాయ చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి అవి అమల్లోకి వచ్చిన తరుణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వాటిపై విపక్ష నేతలు అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన 77 సంవత్సరాల తర్వాత దేశానికి పూర్తిస్థాయి స్వదేశ్ న్యాయవ్యవస్థ లభించిందని అమిత్ షా వెల్లడించారు. అందులోని నిబంధనలతో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు లబ్ధి పొందనున్నారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా బ్రిటిష్ కాలం నాటి పలు సెక్షన్ల స్థానంలో కొత్త వాటిని తీసుకువచ్చామని తెలిపారు. మహిళలపై హింసకు సంబంధించిన నేరాలపై మాట్లాడుతూ... బాధితురాలి ఇంటివద్దే ఆమె వాంగ్మూలం రికార్డు చేసేందుకు కొత్త చట్టాలు అనుమతిస్తాయని, ఆన్‌లైన్‌లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసుకునే వీలు ఉందని గుర్తుచేశారు. "మూక దాడులకు సంబంధించి ఇంతకాలం ప్రత్యేక నిబంధన ఏదీ లేదు. వీటిలో దానిని నిర్వచించాం. రాజద్రోహం అనే పదాన్ని తొలగించాం. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్రతలకు భంగం కలిగించే చర్యలు శిక్షార్హమైనవి" అని వెల్లడించారు. కొత్త చట్టాల ప్రకారం ఆదివారం అర్ధరాత్రి 12.10 గంటలకు గ్వాలియర్‌లో తొలి కేసు నమోదైందని, అది ద్విచక్ర వాహన దొంగతనానికి సంబంధించినదని హోం మంత్రి తెలిపారు. దీనికి ముందు దిల్లీలో వీధి వ్యాపారిపై తొలి కేసు నమోదైందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. తాజాగా దానిపై మంత్రి స్పష్టత ఇచ్చారు. "కొత్త న్యాయ చట్టాలపై విపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. వాటిపై లోక్‌సభలో 9.30 గంటలు, రాజ్యసభలో 6 గంటలు చర్చించాం. నాలుగు సంవత్సరాల చర్చ తర్వాతే వాటిని తీసుకువచ్చాం. కొత్త చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుంది. నేర విచారణ నిర్దిష్ట సమయంలో పూర్తవుతుంది. వాటిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. అలాగే తమ అభిప్రాయాలు చెప్పాలని ఎంపీలకు లేఖ కూడా రాశా" అని అమిత్ షా తెలిపారు. గతంలో పోలీసుల హక్కులకు రక్షణ ఉందని, ఇప్పుడు ఫిర్యాదు చేసిన, బాధిత వ్యక్తి హక్కులకు కూడా రక్షణ లభిస్తుందని చెప్పారు. బ్రిటిష్ పాలన నాటి చట్టాలు శిక్షకు ప్రాధాన్యమిస్తే, తాము న్యాయానికి పెద్దపీట వేశామని మరోసారి గుర్తుచేశారు. మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంటు ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్‌ఎస్‌ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్‌ఏ) అమల్లోకి వచ్చాయి.

# రాహుల్‌కు ఇప్పటికీ పరిపక్వత రాలేదు: యోగి



న్యూఢిల్లీ : హిందువులుగా చెప్పుకునే వారు హింసను, ద్వేషాన్ని, అసత్యాలను ప్రచారం చేస్తున్నారంటూ రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఘాటుగా స్పందించారు. రాహుల్ అపరిపక్వ నేత అని అభివర్ణించారు. లోక్‌సభలో విపక్ష నేత అయిన తర్వాత అయినా ఆయనలో పరిపక్వత వస్తుందని తాము ఆశించామని, అయితే అలాంటిదేమీ లేదన్నారు. అపరిపక్వ నేత మాత్రమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని అన్నారు. ఆయన తన వ్యాఖ్యలకు కాను దేశప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. హిందూ అనేది మన దేశ ఆత్మ అని యోగి ఆదిత్య నాథ్ అన్నారు.

**రాహుల్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం**

లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గొప్ప నేతలంతా అహింస గురించి మాట్లాడారు కానీ ఇప్పుడు హిందువులని చెప్పుకునే వాళ్లు హింస, ద్వేషం, అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. ఈ క్రమంలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కలగజేసుకుని రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. హిందువులను హింసావాదులుగా పేర్కొనడం ఆమోదనీయం కాదని అన్నారు.

# కొత్త చట్టాల్లో 90 శాతం కాపీ పేస్ట్

- ఇవి క్రూర చట్టాలు - ప్రతిపక్షాల విమర్శలు



ఢిల్లీ : గతేడాది పార్లమెంటు ఆమోదించిన భార తీయ న్యాయ సంహిత, బారతీయ నాగరిక సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ చట్టా లు అదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. దీంతో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగు తున్న భారత శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి, భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. ఫలితం గా భారత న్యాయవ్యవస్థలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని అధికార పక్షం చెబుతోంది. ప్రతిపక్షాలు మాత్రం కొత్త చట్టాలను బలవంతంగా అమల్లోకి తెచ్చారని ఆరోపిస్తున్నాయి. "ఎన్నికల్లో రాజకీయంగా, నైతికంగా దెబ్బతిన్న ప్రాని మోదీ, భాజపా రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నట్లు నటిస్తున్నారు. అయితే నేటినుంచి అమలవుతున్న మూడు నేర న్యాయ చట్టాలను 148 మంది ఎంపీలను బలవంతంగా సస్పెండ్ చేసి ఆమోదించారనేది అసలు వాస్తవం. కానీ భారత పార్లమెంటరీ వ్యవస్థపై ఈ 'బుల్డోజర్ న్యాయం" ఆధిపత్యాన్ని 'ఇండియా' కూటమి ఆమోదించబోదు" అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. గత శీతాకాల సమావేశాలనుద్దేశించి ఖర్గే పైవ్యాఖ్యలు చేశారు. రెండు సభల్లో చాలామంది విపక్ష ఎంపీలను అప్పట్లో సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. పార్లమెంటులో భద్రతా వైఫల్యానికి సంబంధించి విపక్షాలు చేపట్టిన నిరసనల మధ్య అప్పటి సస్పెన్షన్‌లు కొనసాగాయి.

అ సమయంలోనే కొత్త న్యాయచట్టాలు పార్లమెంటు ఆమోదం పొందాయి. మరోవైపు కొత్త న్యాయచట్టాల్లో 0-90 శాతం పాత వాటినుంచి కాపీ కొట్టారని సీనియర్ కాంగ్రెస్ నేత చిదంబరం తెలిపారు. ఇప్పటివరకు అమల్లో ఉన్న చట్టాల్లో కొన్ని సవరణలు చేస్తే సరిపోయేదని వ్యాఖ్యానించారు. కొన్ని అంశాల్లో మెరుగులుదిద్దినప్పటికీ వాటిని సవరణల 'రూపంలో తీసుకురావాల్సిందన్నారు. అయితే, కొన్ని మార్పులు మాత్రం రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. కొన్ని విషయాల్లో స్థాయి సంఘాలు సైతం తమ అభ్యంతరాలు తెలియజేశాయని పేర్కొన్నారు. న్యాయ నిపుణులు, బార్ అసోసియేషన్లు, న్యాయమూర్తులు, న్యాయవాదులు పలు వేదికలపై కొత్త చట్టాల్లోని లోపాలను ఎత్తి చూపినట్లు చెప్పారు. వీటిని రాజ్యాంగబద్ధంగా అమలుచేసేందుకు దీర్ఘకాలంలో ఇంకా చాలా మార్పులు చేయాల్సి రావొచ్చని తెలిపారు. కొత్త చట్టాలను తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఓబ్రెయెన్ రాజ్యాంగ విరుద్ధమైన, క్రూరమైనవిగా అభివర్ణించారు. ఇండియా కూటమి నుంచి కొంతమంది వీటిపై పార్లమెంటు కమిటీ ఏర్పాటుకు డిమాండ్ చేశామన్నారు. చట్టాలపై తమ అభ్యంతరాలను వ్యక్తంచేస్తూ సవివరమైన లేఖను కూడా అందజేశారు.

# మేధా పాట్కర్‌కు ఐదు నెలల జైలు శిక్ష, రూ. పది లక్షల ఫైన్



న్యూఢిల్లీ: ప్రముఖ సామాజిక కార్యకర్త మేధా పాట్కర్‌కు ఢిల్లీ సాకేత్ కోర్టు ఐదు నెలల సాధారణ జైలు శిక్ష విధించింది. ఆమెపై పరువు నష్టం కేసు వేసిన ప్రస్తుతం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనాకు రూ.10 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ రాఘవ్ శర్మ ఈ మేరకు సోమవారం తీర్పు ఇచ్చారు. మేధా పాట్కర్ వయసు రిత్యా సాధారణ శిక్ష విధించినట్లు పేర్కొన్నారు. అయితే ఈ తీర్పుపై అప్పీల్ చేసుకునేందుకు వీలుగా ఆమెకు విధించిన శిక్షను ఆగస్టు 1 వరకు కోర్టు సస్పెండ్ చేసింది. కాగా, కోర్టు తీర్పుపై మేధా పాట్కర్ స్పందించారు. 'సత్యం ఎప్పటికీ ఓడిపోదు. ఎవరి పరువు తీయడానికి ప్రయత్నించలేదు. మా పని మాత్రమే చేశాం. కోర్టు తీర్పును సవాల్ చేస్తాం' అని అన్నారు.

2000లో నర్మదా బచావో ఆందోళనకు వ్యతిరేకంగా, తనపై ప్రకటనలు జారీ చేసిన నాటి అహ్మదాబాద్‌కు చెందిన ఎన్జీవో సంస్థ నేషనల్ కౌన్సిల్ ఫర్ సివిల్ లిబర్టీస్ చీఫ్‌గా ఉన్న సక్సేనాపై మేధా పాట్కర్ దావా వేశారు. మరోవైపు ఒక టీవీ ఛానెల్‌లో కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన మేధా పాట్కర్ తన పరువుకు నష్టం కలిగించినట్లు సక్సేనా ఆరోపించారు. పరువు నష్టం దావాతో సహా రెండు కేసులను ఆమెపై నమోదు చేశారు. 24 ఏళ్ల పాటు సాగిన పరువు నష్టం కేసులో మేధా పాట్కర్‌ను దోషిగా కోర్టు నిర్ధారించింది. ఆమెకు 5 నెలలు జైలు శిక్ష విధించింది. అలాగే ప్రస్తుతం ఢిల్లీ ఎల్జీగా ఉన్న సక్సేనాకు రూ.10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.